ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -79 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 31 డిసెంబర్ 2024

# తెలుగుతల్లికి జలహారతి

## రాయలసీమకు గోదావరి జలాలు - గేమ్ ఛేంజర్ కానున్న బనకచర్ల

నదుల అనుసంధానంతో

వృధానీటికి అడ్డుకట్ట

రాయలసీమకు నీటిని అందిస్తే

డెల్టాతో పోటీ

ప్రాజెక్టులపై చంద్రబాబు పవర్

పాయింట్ ప్రజెంటేషన్

జగన్‌కు క్రెడిబిలిటీ లేదని విమర్శలు



అమరావతి,డిసెంబర్30ఆంధ్రప్రగతి : బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ అవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బనకచర్లకు నీటిని తీసుకెళ్లగలిగితే నదుల అనుసంధానం పూర్తయినట్లేనని, ఈ ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన రిజర్వాయర్ల అనుసంధానం కూడా పూర్తవుతుందని చెప్పారు. నీటిలభ్యతను బట్టి కర్నూలు జిల్లా బనకచర్ల రెగ్యులేటర్‌కు రోజుకు కనీసం 2 టీఎంసీలు తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటాం. గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్రానికి 'గేమ్ ఛేంజర్' అవుతుంది. బనకచర్లకు నీటిని తీసుకెళ్లగలిగితే నదుల అనుసంధానం పూర్తయినట్లేనని వివరించారు. ఈ ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన రిజర్వాయర్ల అనుసంధానం కూడా పూర్తవుతుంది. రాష్ట్రంలో అదనపు ఆయకట్టు అందుబాటులోకి వస్తుంది. గోదావరి - బనకచర్ల పూర్తయితే తెలుగుతల్లికి జలహారతి ఇచ్చినట్లే. తెలుగు రాష్ట్రాల్లో 90శాతం ప్రాజెక్టులు తెదేపా హయాంలో చేపట్టినవేనని తెలిపారు. మిగతా 2లో...

# పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం సక్సెస్

- రాత్రి 10 గంటల 15 సెకన్లకు నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్
- టార్గెట్, ఛేజర్ అనే ఉపగ్రహాలను మోసుకెళ్లిన పీఎస్ఎల్వీ సి-60
- డాకింగ్, అన్ డాకింగ్ టెక్నాలజీ అభివృద్ధిలో భాగంగా తాజా ప్రయోగం
- ప్రయోగం విజయవంతం కావడంతో ఇస్రో సంబరాలు

శ్రీహరికోట డిసెంబర్30ఆంధ్రప్రగతి : శ్రీహరికోటలోని షార్ రాకెట్ ప్రయోగం కేంద్రం నుంచి చేపట్టిన పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం సక్సెస్ అయింది. స్పేస్ డాకింగ్ ఎక్స్ పెరిమెంట్ (స్పేడెక్స్) లో భాగంగా టార్గెట్, ఛేజర్ అనే జంట ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ సి-60 రాకెట్ విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ రెండు శాటిలైట్ల బరువు 440 కిలోలు. ఈ రాత్రి 10 గంటల 15 సెకన్లకు కౌంట్ డౌన్ ముగియగా, రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. కాసేపటి తర్వాత ఎలాంటి లోపాలకు తావులేని రీతిలో టార్గెట్, ఛేజర్ ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి చేర్చింది. అంతరిక్షంలో స్పేస్ క్రాఫ్ట్ ల డాకింగ్, అన్ డాకింగ్ చేసేందుకుమిగతాది 2లో...



# ఉగాది నుంచి ఉచిత బస్సు ప్రయాణం

## ఉన్నతస్థాయి సమీక్షలో చంద్రబాబు




అమరావతి,డిసెంబర్30ఆంధ్రప్రగతి : అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలోని మరో హామీని నెరవేర్చే దిశగా ఏపీ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే దిశగా చర్యలు వేగవంతం చేసింది. ఈ మేరకు పలువురు ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరుపుతున్నారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీఎండీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అంశంపై తీసుకుంటున్న చర్యలపై సీఎం ఆరా తీశారు. ఈ విధానం అమల్లో ఉన్న కర్ణాటక, దిల్లీ, తెలంగాణ రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తామని అధికారులు తెలిపారు. దీనిపై సమగ్ర నివేదికను వీలైనంత త్వరగా అందజేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఉగాది నాటికి పథకం అమల్లోకి తెచ్చేలా పనులు వేగవంతం చేయాలని దిశానిర్దేశర చేశారు.

# జమిలి ఎన్నికల కోసం వైకాపాలో తొందర

-త్వరగా అధికారం దక్కుతుందనే ఆశ

-కూటమి ప్రభుత్వం విఫలమైందన్న ప్రచారం







# పేర్ని నాని భార్య జయసుధకు ఊరట

ముందస్తు బెయిల్ ఇచ్చిన జిల్లా కోర్టు

# పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన జయమంగళ వెంకటరమణ

ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన

జయమంగళ వెంకటరమణ

ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా

వెంకటరమణతో పాటు

జనసేనలో చేరిన గంజి చిరంజీవి

కండువాలు కప్పి ఆహ్వానం పలికిన పవన్ కల్యాణ్




# ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయ సేకరణ

ఎస్సీ వర్గీకరణపై గుంటూరులో అభిప్రాయ

సేకరణ జరిపిన ఏకసభ్య కమిషన్

గుంటూరు కలెక్టరేట్ లో కార్యక్రమం

హాజరైన వివిధ సామాజిక వర్గాల నేతలు

అభిప్రాయాలు తెలిపిన పిల్లి మాణిక్యాలరావు,

డొక్కా మాణిక్యవరప్రసాద్, మంద కృష్ణ




# గోటితోపోయే దానిని గొడ్డలిదాకా తెచ్చారు

## సంధ్య థియేటర్ ఘటనపై పవన్ వ్యాఖ్య

గుంటూరు:డిసెంబర్30ఆంధ్రప్రగతి : గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన, సినీనటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌పై పవన్‌కల్యాణ్ స్పందించారు. మంగళగిరిలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప నాయకుడుని, కిందిస్థాయి నుంచి ఎదిగారని కితాబునిచ్చారు. వైకాపా విధానాల తరహాలో అక్కడ వ్యవహరించలేదు. ఆ రాష్ట్రంలో బెనిఫిట్‌షోలకు అవకాశమిచ్చారు. టికెట్ ధర పెంపునకూ వెసులుబాటు కల్పించారు. ఆయన సహకారంతోనే సినిమాల కలెక్షన్లు పెరిగాయి. 'సలార్', 'పుష్ప2'వంటి సినిమాలకు భారీ వసూళ్లు వచ్చాయి. 'పుష్ప2' సినిమాకు సీఎం రేవంత్ పూర్తిగా సహకరించారు. టికెట్ రేట్ల పెంపునకు అవకాశం ఇవ్వడం కూడా చిత్ర పరిశ్రమను ప్రోత్సహించడమే అవుతుందని అన్నారు.



# తెలుగుతల్లికి జలహారతి

(మొదటి పేజి తరువాయి)

దాదాపు అన్ని ప్రాజెక్టులు తెదేపా అధికారంలో ఉన్నప్పుడే చేపట్టామన్నారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో తెలుగు గంగ ప్రాజెక్టుపై ఒప్పందం జరిగిందని గుర్తు చేశారు. అప్పట్లో శ్రీశైలం నుంచి కెనాల్ ద్వారా తెలుగుగంగకు నీళ్లు ఇవ్వడానికి ఎన్టీఆర్ సిద్ధమని చెప్పారన్నారు. అలా రాయలసీమకు తెలుగుగంగ నీళ్లు తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు.'వెలిగొండ, తోటపల్లి ప్రాజెక్టులు నేనే ప్రారంభించాను. ఉత్తరాంధ్ర జిల్లాల్లో నీటి కొరత, వర్ష పాతం ఎక్కువ. రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కరవు వల్ల సాగు దెబ్బతింటోంది. నీళ్లు ఇవ్వగలిగితే రాయలసీమను రత్నాలసీమగా చేయవచ్చు. గతంలో అనంతపురంలో అతి తక్కువ తలసరి ఆదాయం ఉండేది. ఉద్యాన పంటలతో ఆ జిల్లాలో తలసరి ఆదాయం 4-5 శాతానికి చేరింది. పట్టిసీమ చేపట్టిన తర్వాత సరైన సమయానికి పంటలు చేతికి అందే పరిస్థితి వచ్చింది. కృష్ణాలో నీళ్లు తగ్గాయి. గోదావరిలో నీటి ప్రవాహం ఉంది. కృష్ణా నది నుంచి 2,989 టీఎంసీల వరద ప్రవాహం సముద్రంలోకి వెళ్తోంది. నదుల అనుసంధానంతో కరవు, వరద పరిస్థితులు ఎదుర్కోవచ్చు. కృష్ణా తూర్పు, పశ్చిమ డెల్టాలకు నీళ్లు ఇవ్వాల్సి ఉంది. గోదావరి నుంచి కృష్ణాకు కనీసం 200 టీఎంసీలు తీసుకురావాలన్నారు. ఈ ఏడాది 4,114 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలోకి వెళ్లాయి. రాష్ట్రంలో రిజర్వాయర్ల సామర్థ్యం 983 టీఎంసీలకు చేరింది. ప్రస్తుతం రిజర్వాయర్లలో 729 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. జనవరి 1 నాటికి రిజర్వాయర్లలో 74 శాతం నీళ్లు ఉండటం రికార్డు. ఖరీఫ్ పంటలకు ముందస్తుగా నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. వరదలు, తుపానుల కంటే ముందుగా పంట చేతికి వచ్చే వీలుంది' అని చంద్రబాబు తెలిపారు.

మూడు దశల్లో బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రణాళికలు చేపట్టాం. పోలవరం నుంచి కృష్ణా నదికి నీరు మళ్లించడం మొదటి దశ. రెండో దశలో బొల్లాపల్లి జలాశయం నిర్మించి నీళ్లు తరలిస్తాం. మూడోదశలో బొల్లాపల్లి నుంచి బనకచర్లకు నీటిని మళ్లిస్తాం. రాయలసీమకు బనకచర్ల గేట్‌వే కానుంది. ఈ ప్రాజెక్టుతో

సీమ జిల్లాలతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు లబ్ది చేకూరుతుంది. రూ.80 వేల కోట్లతో ప్రాజెక్టును పూర్తి చేస్తే రాష్ట్రానికి ఎంతో ఆదాయం వస్తుంది. డబ్బుంటే 3 ఏళ్లలో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేయొచ్చు. ఇది దేశంలోనే అతి పెద్ద సాగునీటి మౌలిక వసతి అవుతుంది. ప్రధాని మోదీకి ఈ ప్రాజెక్టు నివేదిక పంపిస్తున్నాం. ప్రాజెక్టుపై ఇప్పటికే కేంద్ర ఆర్థికమంత్రితో మాట్లాడాం. కేంద్రమే ఈ ప్రాజెక్టు వ్యయాన్ని భరించలేదు. హైబ్రిడ్ మోడల్‌లో నిధుల సమీకరణకు ఆలోచిస్తున్నామని అన్నారు. గోదావరి-బనకచర్లతో 80 లక్షల మందికి తాగునీరు అందుతుంది. 7.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు వస్తుంది. ఈ ప్రాజెక్టు నిర్మించేందుకు 48వేల ఎకరాల భూసేకరణ అవసరం. ఇది చరిత్రను తిరగరాయబోయే ప్రాజెక్టు. చాలా సీరియస్‌గా తీసుకున్నాం. గోదావరి- బనకచర్లతో భావితరాలకు నీటి సమస్య ఉండదు. ఈ ప్రాజెక్టుపై ప్రజల్లో కూడా చర్చ జరగాలి. ప్రైవేటు సంస్థలు చేపడితే ప్రభుత్వం చెల్లింపులు చేసే విధానాన్ని రాజస్థాన్‌లో అమలు చేశారు. రోడ్ల మాదిరిగా ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ ప్రైవేటు సంస్థలు చేపట్టాలి. వయబిలిటి గ్యాప్ ఫండ్ వరకు ప్రభుత్వం ఇస్తుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ పూర్తి చేసి 2-3 నెలల్లో టెండర్లు పిలుస్తాం అన్నారు. ప్రపంచం మొత్తం ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ వైపు ప్రయాణిస్తోంది. మనమూ ఆ దిశగా ప్రయాణం చేయాల్సి ఉంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికు క్రెడిబులిటీ లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఐదేళ్లలో ఏం జరిగింది...ఇప్పుడు ఏం జరిగింది అని ప్రజలు చూస్తున్నారన్నారు. జగన్ ఎప్పుడు ఏం చేస్తారనేది అతనికే తెలియదని ఎద్దేవా చేశారు. క్రెడిబిలిటీ లేని నాయకులు, హిడెన్ ఏజెండాతో మాట్లాడతారని సెటైర్లు గుప్పించారు. వాస్తవాలు లేకుండా జగన్ మాట్లాడతారని మండిపడ్డారు. అబద్దాలతో రాజకీయం చేశారని.. ఇప్పుడు అలాకాదని అన్నారు. రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయంలో సాగునీటి ప్రాజెక్టలపై సీఎం చంద్రబాబు పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మీడియా, ఫైనాన్స్, వ్యవస్థలు, వ్యక్తులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని చెప్పారు. వాటర్ సెక్యూరిటీకి ఎంతో ప్రాధాన్యం ఇచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. గండికోట, సోమశిల విస్తరణ, కండలేరు వంటి ప్రాజెక్టులు ముందుకు తీసుకువెళ్లామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 7 మండలాలు తెలంగాణలో ఉన్న వాటిని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి చెప్పి వాటిని ఏపీలో విలీనం చేశామని గుర్తుచేశారు. రాయలసీమకు నీరు వస్తే డెల్టాతో పోటీపడుతుంది. కృష్ణానదిలో పై నుంచి నీరురావడం లేదు, పట్టిసీమ వచ్చాక సరైన సమయంలో పంట వేయగలుగుతున్నాం. గోదావరి, కృష్ణాలో నీళ్లుతగ్గినా గోదావరిలో నీరు వస్తోంది. రాష్ట్రంలో కరవును సమర్థంగా ఎదుర్కొంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదన్నారు. సమర్థంగా నదులు అనుసంధానం చేసి రిజర్వాయర్‌లు కట్టుకుంటే నీటి సమస్య పరిష్కారమవుతుంది. ఏపీకి కరవు, తుఫాను వల్ల ఇబ్బందులు ఉన్నాయి. వంశధార-నాగావళి-గోదావరి-కృష్ణ వరకూ కలిపే అవకాశం ఉంటుంది. తుంగభద్ర- శ్రీశైలం - నాగార్జునసాగర్ - ప్రకాశం బ్యారేజి, చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ వస్తే నాగార్జున సాగర్ లెఫ్ట్ మెయిన్ కెనాల్ పూర్తి అవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. 'నాగార్జన సాగర్ నుంచి వెలుగొండ ఆయకట్టును కవర్ చేసి బనకచర్ల నుంచి నల్లమల టన్నల్ ద్వారా నీరు తీసుకెళ్లవచ్చు. దీనికి నదులు, రిజర్వాయర్‌లు అనుసంధానం చేయొచ్చు.ఈ ప్రాజెక్టు వల్ల 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాలు కొత్త ఆయకట్టు వస్తుంది. ఏపీ అంతా అనుసంధానం అవుతుంది. అందుకే ఈ ప్రాజెక్టును తెలుగుతల్లికి జలహరతి అంటున్నాం. గోదావరి నుంచి కృష్ణ నాగార్జున సాగర్ రైట్ మెయిన్ కెనాల్ బోల్లాపల్లి అక్కడి నుంచి బనకచర్ల పోలవరం డ్యాం నుంచి

ప్రకాశం బ్యారేజ్ రైట్ మెయిన్ కెనాల్, తాటిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ వరుకు తీసుకెళ్తాం. 4వేల నుంచి 10 వేల క్యూసెక్కులు పేరలల్ కెనాల్‌గా ఇస్తాం అది కాస్ట్ ఎఫెక్టివ్‌తో ఉంటుంది. ఇది చేస్తే కృష్ణా తూర్పు, పశ్చిమ డెల్టాలతో అనుసంధానమై 2 టీఎంసీలు తీసుకెళ్లగలుగుతాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

'తెలుగు తల్లికి జలహారతి ప్రాజెక్టు రూపకల్పన చేశాం. విజన్ 2047 డాక్యుమెంట్‌లో బాగంగా వాటర్ ప్రాజెక్టు ప్రొవిజన్ ఉంచాం. ఇది దాదాపు ప్రస్తుతానికి రూ.80.112 కోట్లు వ్యయం అవుతుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే రాష్ట్రానికి గేమ్ చేంజర్ లాంటిది. సాగునీరు...తాగునీరు..రాయలసీమ ప్రాంతాలకు పరిశ్రమలకు నీరు అందుతుంది. పవర్ పాయింట్ ద్వారా ప్రాజెక్ట్ గురించి సీఎం చంద్రబాబు వివరించారు.ఈప్రాజెక్టులో లిఫ్టులు, టన్నల్, గ్రావీటీ ద్వారా నీటిని తరలిస్తాం. 3 టీఎంసీల నీటిని పోలవరం నుంచి తీసుకుని ఒక టీఎంసీల వాడి రెండు టీఎంసీలు రాయలసీమకు పుష్ చేస్తాం. ఈ ప్రాజెక్టు చేయగలిగితే ఇండియాలోనే గొప్ప ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వస్తుంది. రాయలసీమతో పాటు అన్నిప్రాంతాలు అభివృద్ధి జరుగుతుంది' అని సీఎం చంద్రబాబు తెలిపారు. సముద్రంలో కలిసే మొత్తం గోదావరిలో 10శాతం నీటిని మాత్రమే తీసుకుంటున్నాం. ఇది చరిత్ర తిరగ రాయబోయే ప్రాజెక్టు అందుకే దీనికి తెలుగుతల్లికి జలహరతి అన్నాం. ఇదిచేయడం ద్వారా రాబోయే తరాలకు నీటి సమస్య లేకుండా చేయొచ్చన్నారు. నాలుగు వేల మెగావాట్లు మనం వాడితే పంప్ ఎనర్జీ ద్వారా పీక్ టైంలో విద్యుత్ వస్తుంది. విద్యుత్ విషయంలో యూనిట్ కాస్టును తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం. అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## పేర్ని నాని భార్య జయసుధకు ఊరట

### ముందస్తు బెయిల్ ఇచ్చిన జిల్లా కోర్టు

మచిలీపట్నండిసెంబర్30ఆంధ్రప్రగతి :

మాజీ మంత్రి పేర్ని నాని భార్య జయసుధకు మచిలీపట్నం కోర్టులో ఊరట దక్కింది.. అయితే విచారణకు సహకరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నాని భార్య జయసుధ మచిలీపట్నం కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. గత వారం విచారణ ముగించిన జిల్లా కోర్టు.. విచారణను వాయిదా వేసిన విషయం విదితమే.. అయితే, బియ్యం మాయం కేసులో ఏ1గా ఉన్న పేర్ని జయసుధకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది కోర్టు.. ఈ కేసులో విచారణకు సహకరించాలని జయసుధకు ఆదేశాలు జారీ చేసింది.. కాగా, ఏ2 మేనేజర్ మానస తేజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.. మరోవైపు.. గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయమైన వ్యవహారంలో జయసుధకు మరోసారి పోలీసులు నోటీసులు జారీ చేశారు.. మొదట 185 మెట్రిక్ టన్నుల బియ్యం మాయం అయ్యాయంటూ రూ.1.68 కోట్ల జరిమానా విధించగా.. ఆ తర్వాత మరిన్ని బస్తాల బియ్యం మాయమైనట్టు గుర్తించారు. మొత్తంగా గోడౌన్ నుంచి 378 మెట్రిక్ టన్నుల బియ్యం మాయం అయ్యాయని చెబుతున్నారు అధికారులు.. అయితే, ఈ కేసు వెలుగు చూసిన తర్వాత మాజీ మంత్రి పేర్నినాని కుటుంబం మొత్తం అజ్ఞాతంలోకి వెళ్లిన విషయం విదితమే.. కొన్నిసార్లు పేర్నినాని కనిపించినా.. ఆయన ఫ్యామిలీ మొత్తం అప్పటి నుంచి అజ్ఞాతంలో ఉన్న విషయం విదితమే.. వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబానికి చెందిన గోదాములో బియ్యం మాయం కేసులో పోలీసులు దూకుడు పెంచారు. ఆదివారం గోదాము మేనేజర్ మానస తేజను, సోమవారం కృష్ణా జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ కోటి రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో కోటి రెడ్డికి ప్రమేయముందని పోలీసుల అనుమానిస్తున్నారు. పేర్ని నాని గోదాములో రేషన్ బియ్యం మాయమయ్యాయని కోటి రెడ్డి ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు. బియ్యం నిల్వల మాయం అంశంలో తనపై అనుమానం రాకుండా పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు.

## ఎపి నూతన సిఎస్‌గా విజయానంద్

### నీరబ్ స్థానంలో నియమించిన ప్రభుత్వం



అమరావతి,డిసెంబర్30ఆంధ్రప్రగతి :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ నియమితులయ్యారు. 1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్‌ను సీఎస్‌గా నియమిస్తూ ఆదివారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ డిసెంబర్ 31తో పదవీవిరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో కొత్త సీఎస్‌గా విజయానంద్ బాధ్యతలు చేపడతారు. బీసీ అధికారి విజయానంద్‌కు సీఎస్‌గా అవకాశం ఇవ్వడంతో టీడీపీ నేతలతో పాటు ప్రభుత్వ వర్గాల్లో పెద్ద చర్చ నడుస్తోంది. 1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బీసీ అధికారికి సీఎం చంద్రబాబు టాప్ పోస్ట్ ఇచ్చారని పలువురు టీడీపీ నేతలు, ప్రభుత్వ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. చంద్రబాబు నాయకత్వంలో బీసీ నేతలకు, అధికారులకు ఎప్పుడూ సమున్నత గౌరవం దక్కుతుందని అధికారులు అంటున్నారు. ఉమ్మడి ఏపీలో గానీ, నవ్యాంధ్రలో గానీ ఇప్పటి వరకు బీసీలకు సీఎస్ పోస్టు దక్కలేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. తొలిసారి బీసీ అధికారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన సీఎంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. బీసీలకు నారా చంద్రబాబు ఎప్పుడూ పెద్దపీట వేస్తారని నేతలు, అధికారులు అంటున్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన టీటీడీ ఈవోగా బీసీ అధికారిగా శ్యామల రావు నియామకం జరిగిందంటున్నారు. అటు ప్రభుత్వంలోను, పార్టీలోనూ బీసీలకు చంద్రబాబు సముచిత స్థానం ఇచ్చారని నేతలు చర్చించుకుంటున్నారు. తెలుగు దేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా బీసీ నేత పల్లా శ్రీనివాస్‌కు అవకాశం ఇచ్చారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. శాసన సభ స్పీకర్‌గా మరో సీనియర్ నేత చింతకాలయ అయ్యన్న పాత్రుడుకు అవకాశం వచ్చిందంటున్నారు. వైసీపీ ప్రభుత్వంలో సీఎస్, డీజీపీ సహా అన్ని కీలక స్థానాల్లో తన సామాజిక వర్గానికి చెందిన వాళ్లనే వైఎస్ జగన్ నియమించారని టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు.

## ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయ సేకరణ

డిసెంబర్30ఆంధ్రప్రగతి :

ఎస్సీ వర్గీకరణపై నియమించిన ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా నేడు గుంటూరు కలెక్టరేట్ లో అభిప్రాయ సేకరణ జరిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ సామాజిక వర్గాలకు చెందిన నేతలు రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రాలు అందించారు. లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ, గత పాలకులు కొన్ని కులాలను భుజాన వేసుకున్నారని, తద్వారా మిగిలిన కులాల వారికి రిజర్వేషన్ల ఫలాలను దూరం చేశారని విమర్శించారు. ఆయా కులాలకు ఎస్సీ వర్గీకరణ ద్వారా మేలు చేసేందుకు చంద్రబాబు ముందుకొచ్చారని తెలిపారు. రిజర్వేషన్ల ఫలాలు అందరికీ అందితేనే అంబేద్కర్ కల నిజమవుతుందని అన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ స్పందిస్తూ... మాదిగలు రిజర్వేషన్ ఫలాలను తక్కువగా పొందుతున్నారని వివరించారు. ఎస్సీ వర్గీకరణ చేయడమే న్యాయబద్ధం అని స్పష్టం చేశారు. దీనిపై మాలలు, మాదిగలు ఏకాభిప్రాయం కలిగి ఉన్నారని అనుకుంటున్నట్టు తెలిపారు. మాదిగలకు అన్యాయం జరిగిందని మాలలు కూడా చెప్పడం గమనార్హం అని డొక్కా మాణిక్య వరప్రసాద్ వ్యాఖ్యానించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. వెనుకబడిన అన్ని వర్గాలకు న్యాయం జరగాలని కోరుతున్నామని స్పష్టం చేశారు. త్వరితగతిన వర్గీకరణ చేసి అన్ని వర్గాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చిన నేపథ్యంలో, ఏపీ ప్రభుత్వం ఇటీవల రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా సభ్యుడిగా ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేసింది. గత కొన్ని రోజులుగా రాజీవ్ రంజన్ మిశ్రా వివిధ జిల్లా కేంద్రాల్లో అభిప్రాయసేకరణ జరుపుతున్నారు.

## పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన జయమంగళ వెంకటరమణ

### వెంకటరమణతో పాటు జనసేనలో చేరిన గంజి చిరంజీవి





ఇటీవలే వైసీపీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కైకలూరు నియోజకవర్గం నేత జయమంగళ వెంకటరమణ నేడు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఆయనతో పాటు ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, ఆయన అర్థాంగి రాధ కూడా జనసేనలో చేరారు. వారికి పవన్ కల్యాణ్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీకి తగిన విధంగా సేవలు అందించాలని సూచించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం సక్సెస్




**(మొదటి పేజి తరువాయి)**అవసరమైన టెక్నాలజీని అభివృద్ధి చేయడం ఈ రాకెట్ ప్రయోగం ముఖ్య ఉద్దేశం. సొంతంగా ఓ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలనుకుంటున్న భారత్ కు ఈ డాకింగ్, అన్ డాకింగ్ టెక్నాలజీ ఎంతో కీలకం. ఇప్పటివరకు ఈ టెక్నాలజీ అమెరికా, రష్యా, చైనా వద్ద మాత్రమే ఉంది. ఇక, పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం విజయవంతం అయిన నేపథ్యంలో, ఇస్రో వర్గాలు సంబరాలు చేసుకున్నాయి.

## ఎట్టకేలకు తెలంగాణ ప్రతినిధులకు గౌరవం

### శ్రీవారి దర్శనంకు సంబంధించి లేఖ రాసిన ఏపీ సీఎం

### తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతిస్తున్నట్లు వెల్లడి

డిసెంబర్30ఆంధ్రప్రగతి :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు లేఖ రాశారు. తిరుమల శ్రీవారి దర్శనానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతిస్తున్నట్లు ఈ లేఖలో పేర్కొన్నారు.ప్రతివారం ఏదైనా రెండు రోజుల్లో వీఐపీ బ్రేక్ దర్శనం కోసం 2 లేఖలు, ప్రత్యేక దర్శనం కోసం 2 లేఖలను స్వీకరించనున్నట్లు అందులో తెలిపారు. సోమవారం నుంచి గురువారం వరకు ఏవైనా రెండు రోజులు అనుమతిస్తామన్నారు.అమరావతి,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించడంపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సిఫార్సు లేఖలను అనుమతించేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించారని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. సోమవారం సీఎంతో బీఆర్ నాయుడు సమావేశమయ్యారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై చంద్రబాబుతో చర్చించారు. వారానికి నాలుగు సిఫార్సు లేఖలు అనుమతించేందుకు చంద్రబాబు అంగీకరించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. వారానికి రెండు బ్రేక్ దర్శనాలు, రెండు రూ.300 దర్శనానికి సంబంధించిన లేఖలు అనుమతించేందుకు సీఎం అనుమతి ఇచ్చారని బీఆర్ నాయుడు వెల్లడించారు.

**చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు**

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబుకు, టీటీడీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు తెలంగాణ సీఎంవో ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనానికి తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల విజ్ఞాపన లేఖలను అనుమతించడానికి ఆదేశాలిచ్చిన చంద్రబాబు గారికి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను టీటీడీ అనుమతించేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. ఆ లేఖపై స్పందించిన చంద్రబాబు... టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడితో కలిసి చర్చించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు తమ నిర్ణయాన్ని తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేశారు.

## గోటితోపోయే దానిని గొడ్డలిదాకా తెచ్చారు

**(మొదటి పేజి తరువాయి)**

అల్లు అర్జున్ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలియదు. చట్టం అందరికీ సమానం. ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పుపట్టను. భద్రత గురించే వారు ఆలోచిస్తారు. థియేటర్ స్టాఫ్ కూడా అల్లు అర్జున్‌కు ముందు చెప్పి ఉండాల్సింది. పోనీ, సీట్లో ఆయన కూర్చొన్నాక అయినా, చెప్పి తీసుకెళ్లాల్సిందని అన్నారు. అల్లు అర్జున్ తరఫున ఎవరో ఒకరు బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉంటే బాగుండేది. ఈ ఘటనలో రేవతి చనిపోవడం నన్ను కలచి వేసింది. గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారు. మేమంతా అండగా ఉన్నామని ముందే చెప్పి ఉండాల్సింది. తమ ప్రమేయం లేకుండా తప్పు జరిగి పోయిందని విచారం వ్యక్తం చేయాల్సింది. ఈ విషయంలో ఎక్కడో మానవతా దృక్పథం లోపించింది. అందరూ రేవతి ఇంటికి వెళ్లి భరోసా ఇచ్చి ఉండాల్సింది. పరామర్శించకపోవడం వల్లే ప్రజల్లో ఆగ్రహం వచ్చింది. తన వల్లే ఒకరు చనిపోయారనే వేదన అర్జున్‌లో ఉంది' 'సినిమా అంటే టీమ్.. అందరి భాగస్వామ్యం. అల్లు అర్జున్ ఒక్కడినే దోషిగా మార్చడం కూడా కరెక్ట్‌కాదు. తొక్కిసలాట ఘటన తర్వాత చోటు చేసుకున్న పరిణామాలపై సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి స్పందించారు. కొన్నిసార్లు పరిస్థితులను బట్టి నిర్ణయాలు ఉంటాయి. చిరంజీవి కూడా గతంలో అభిమానులతో కలిసి సినిమాలు చూసేందుకు వెళ్లేవారు. కాకపోతే ఆయన ముసుగు వేసుకుని ఒక్కరే థియేటర్‌కు వెళ్లేవారు' 'సినిమా పరిశ్రమలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. పరిశ్రమలోని వారందరూ కూర్చొని మాట్లాడాలి. పవన్‌కల్యాణ్ అన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

మంగళవారం 31 డిసెంబర్ 2024

# చిరుధాన్యాలు, ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించండి

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 30: కొర్రలు, సామలు, ఊదలు, అరికలు, వరిగలు, జొన్నలు, సజ్జ వంటి చిరుధాన్యాలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు ప్రాంగణంలో చిరుధాన్యాల ఉత్పత్తులు, సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన కాయగూరలు, ఆకు కూరల స్టాళ్ళను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను సేవించి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కొర్రలు, సామలు, ఊదలు, అరికలు, వరిగలు, జొన్నలు, సజ్జ వంటి చిరుధాన్యాలు, సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులు వినియోగించేలా రైతులు, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో దేశవాళి విత్తనాలతో పండించిన బ్లాక్ రైస్, రెడ్ రైస్, చిట్టి ముత్యాలు, కొజ్జా పటాలియా, మైసూర్ మల్లిక తదితర దేశ వాలి విత్తనాలను ఆమె పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామంలో రైతు బాల మద్దిలేటి పకృతి వ్యవసాయం ద్వారా పండించిన 10 రకాల దేశవాలి వెరైటీస్ ను కలెక్టర్ పరిశీలించారు. అలాగే పాణ్యం మండలం నెరవాడ, ఆత్మకూరు మండలం ఈర్నపాడు గ్రామంలో సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయల ఉత్పత్తులను కలెక్టర్ పరిశీలించారు. తక్కువ ఖర్చుతో సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే చిరుధాన్యాలు, సేంద్రియ ఆహార ఉత్పత్తులను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తీసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఫిర్యాదుదారులకు మధ్యాహ్న భోజన పంపిణీ

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 30: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఓంకారం కాశిరెడ్డి నాయన ఆశ్రమం సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదుదారులకు మధ్యాహ్నం భోజనాన్ని పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ ప్రాంగణంలో ఫిర్యాదుదారులకు మధ్యాహ్న భోజన పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి అర్జీదారులు వచ్చి తమ సమస్యలను విన్నవిస్తుంటారని... ఫిర్యాదుదారులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పి జి ఆర్ ఎస్ ప్రాంగణంలో షెడ్ వేయించడంతోపాటు ప్రశాంతంగా కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగానే చల్లటి మంచినీళ్లతో పాటు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఓంకారం కాశిరెడ్డి నాయన ఆశ్రమం సంయుక్త ఆధ్వర్యంలో అర్జీదారులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 2023 మే నుండి ఆహారం పంపిణీ చేస్తున్న కార్యక్రమానికి కాశిరెడ్డి నాయన ఆశ్రమం వారు గత రెండు నెలల నుండి సహకరిస్తున్నారన్నారు. నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు ఫిర్యాదుదారులకు అందిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ, కాశిరెడ్డి అనే ఆశ్రమ నిర్వాహకులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి సోమవారం 350 మంది అర్జీదారులు మధ్యాహ్న భోజనాన్ని స్వీకరిస్తున్నట్లు రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఓంకార క్షేత్రం కాశిరెడ్డి నాయన ఆశ్రమం వారి సహకారంతో మరింత ఎక్కువమంది అర్జీదారులకు నాణ్యతతో 7, 8 రకాల ఆహార పదార్థాలతో భోజనాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొని అర్జీదారులకు ఆహార పదార్థాలు వడ్డించడంతోపాటు వారితో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, డీఈఓ జనార్దన్ రెడ్డి, డిస్టిక్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ చింతామణి, రెడ్ క్రాస్ ట్రెజరర్ నాగేశ్వరరావు కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడిన 39.549కేజీ ల గంజాయిని ద్వంశం చేసిన జిల్లా పోలీసులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ డిసెంబర్ 30
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని డోన్ టౌన్ ,ఆళ్లగడ్డ రూరల్,చాగలమర్రి,బండిఆత్మకూరు,కొత్తపల్లి,నంద్యాల మూడవ పట్టణ పోలీసు స్టేషన్ మొదలగు పోలీసు స్టేషన్ లలో 17 ఎండి పిఎస్ కేసులలో సీజ్ చేసిన గంజాయి మొత్తం 39.549 కేజీలు వాటివిలువ 4,74,000/-రూపాయలవిలువగల గంజాయిని సోమవారం నాడు నంద్యాల నుండి అయ్యలూరు రోడ్డుకు పోవు దారిలో గల విజయ పాల డైరీ ఎదురుగా ఉన్న జనసంచారం లేని ఖాళీ స్థలంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు ఆధ్వర్యంలో మరియు మెంబర్ ఆఫ్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ వారి సమక్షంలో గంజాయిని డిస్ట్రక్షన్ చేయడం జరిగింది.

# హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహణ.!

**-ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.**

**-ట్రాఫిక్ నిబందనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలి.**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ లలో అనగా ఆళ్లగడ్డ,నంద్యాల,ఆత్మకూరు,డోన్ సబ్ డివిజన్ లలో పోలీస్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకంపై అవగాహన బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా హెల్మెట్ ధరించి అవగాహన ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ ర్యాలీ టెక్కె మార్కెట్ యార్డ్ నుండి సాయిబాబా నగర్,గవర్నమెంట్ హాస్పిటల్ ,పద్మావతి నగర్, మున్సిపల్ ఆఫీస్, సంజీవనగర్ గేట్, ఆర్టీసీ బస్టాండ్ ,శ్రీనివాస సెంటర్ ,గాంధీ చౌక్ మీదుగా తిరిగి టెక్కె మార్కెట్ యార్డ్ కు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహనచోదకులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అలా హెల్మెట్ ధరించి వాహనం నడపడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.
ఈ నూతన సంవత్సరం సందర్భంగా మద్యం సేవించి గాని మరియు పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపడం కానీ చేయకూడదు అనే సంకల్పాన్ని ప్రతిఒక్కరు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే మొబైల్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్ మరియు ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి చేయకూడదు అని అలా చేసిన వారికి నంద్యాల పోలీసులు గట్టిగా పనిచేసి జరిమాన విదించి వారితో ఆ జరిమాన మొత్తాన్ని వసూలు చేయడం కూడా జరుగుతుందని తెలియచేసినారు. కావున ప్రజలందరూ ట్రాఫిక్ నిబందనలు పాటించి సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# రూ.100 సభ్యత్వంతో కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా.!

**-టీడీపి సభుత్వం ఉంటే కార్యకర్తలకు తగిన గుర్తింపు.**

**-నంద్యాల కూరగాయల మార్కెట్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30: దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీల్లో లేనివిధంగా టిడిపి లో 80 లక్షలకు పైగా క్రియాశీలక సభ్యత్వం చేసుకున్నారని సభ్యత్వం చేసుకున్న కార్యకర్తలను ఎల్లప్పుడూ పార్టీలో తగిన గుర్తింపు వుంటుందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల కూరగాయల మార్కెట్ లో హర్షద్, అజీమ్, అబ్బాస్, అన్వర్ , మాబు అబూబక్కర్ , కరిముల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గం టిడిపి కి కంచు కోట గా పేర్కొన్నారు.. ప్రతీ ఒక్కరూ టిడిపి సభ్యత్వ నమోదు లో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు 50వేల సభ్యత్వాన్ని నంద్యాలలో పూర్తి చేసామని తెలిపారు. ఎన్ఎండి ఫరూక్ గారి గెలుపు వెనక ప్రతి కార్యకర్తల కష్టం వుందన్నారు. సుశిక్షితులైన కార్యకర్తలే తనకు ఆస్తి పాస్తులని ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరారు. సభ్యత్వం రికార్డు స్థాయి లో నమోదుచేసి నంద్యాల నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, 100 రూపాయలతో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు రూపాయలు కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుందన్నారు . నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలకు అభిమానులకు సానుభూతిపరులకు పార్టీ సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. టిడిపి సభ్యుల సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో , పట్టణాల్లో అభివృద్ధి చేస్తున్న తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని అన్నారు. తెలుగుదేశం పార్టీపై ప్రజలు నమ్మకం ఉంచి ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరిచారని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు .పార్టీ సభ్యత్వాల్లో ఏమాత్రం వెనక పడకుండా నంద్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# చదువుల తల్లుల సావిత్రి బాయ్ పూలే, ఫాతిమా షేక్ ల జయంతిలను జయప్రదం చేయండి.



ఆంధ్ర ప్రగతి పాణ్యం డిసెంబర్ 30:
చదువుల తల్లుల జయంతి వరోత్సవాలను జయప్రదం చేయాలని ఓర్వకల్లు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహాల దగ్గర నివాళులర్పిస్తూ సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ ల జయంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని కరపత్రాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్.ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న లు మాట్లాడుతు స్త్రీ విముక్తి (బానిసత్వం) విద్యతోనే సాధ్యమని సావిత్రిబాయి పూలే చెప్పారు అని అన్నారు. భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయుల చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే-ఫాతిమా షేక్ ల జయంతి వారోత్సవాలను కర్నూలు జిల్లా జిల్లా పరిషత్ హాల్ నందు 3వ తారీఖున నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బాల క్రిష్ణ నాయక్ రాజు. శేఖర్. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై ఎర్ర జెండాకు 100 ఏళ్లు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా బైటి పేట నంద్యాల టు పాణ్యం తిరిగే ఆటో స్టాండ్ లో సిపిఐ శాఖ లలో పతావిష్కరణ గావించడం జరిగింది. కె ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నారు.అనంతరం మాట్లాడుతూ భారత గడ్డపై సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాల కి అడుగుపెట్టడం జరుగుతుంది అప్పటినుండి ఇప్పటివరకు అనేక త్యాగాలు బలిదానాలు అజ్ఞా తాలు అనుభవిస్తూ అప్పటి మహానుభావులు నిలబెట్టిన ఎర్ర జెండాను నేటి తరమైన మేము ఆ బాటలో నడుస్తూ ఎర్ర జెండాను భుజాన వేసుకొని నడుస్తున్నందుకు చాలా గర్వంగా ఉంది అని అన్నారు.పేద ప్రజల కోసం కార్మికుల కోసం నిరంతరాయంగా పనిచేస్తూ ఉంటామని అన్నారు.ఈ పతావిష్కరణ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సాల మద్దిలేటి .సహాయ కార్యదర్శి మద్దయ్య. రమేష్. ఆనంద్ సిద్దయ్య నాగ స్వామి సుల్తాన్ దిబ్బన్న కొళాయి. దాస్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# నూతన సంవత్సర వేడుకల్లో పోలీస్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలుతప్పవు

**-దొర్నిపాడుఎస్సై వెంకటేష్**



ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు డిసెంబరు 30: నూతన సంవత్సర వేడుక సందర్భంగా డిసెంబర్ 31 రాత్రి యువకులు పోలీసు నిబంధనలను పాటించి రాబోయే 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూవేడుకలు పోలీస్ నిబంధనలకు లోబడిజరుపుకోవాలని దొర్నిపాడు ఎస్సై వెంకటేష్ అన్నారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొర్నిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందునమద్యం తాగి వాహనం నడపడం చేయరాదన్నారు,మోటార్ వెహికల్ చట్టం 185 ప్రకారం నేరం, దానికి పదివేల జరిమానా లేక ఆరు నెలల జైలు శిక్ష విధించబడును అన్నారు. మద్యం తాగి డ్రైవింగ్ చేసిన వ్యక్తి యొక్క డ్రైవింగ్ లైసెన్స్ మూడు నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు లేదా శాశ్వతంగా రద్దు చేయబడుతుంది అన్నారు.మద్యం షాపులు ప్రభుత్వంఅనుమతించిన సమయం వరకే తెరిచి విక్రయించాలన్నారు. మైనర్లు మోటార్ సైకిల్ ను గానీ వాహనాలు గాని నడపకూడదు అట్లా చేసినచో వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అన్నారు.ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను తీసివేయకూడదు అలా సైలెన్సర్లు తీసివేసిన వాహనాల యజమానుల పై అదేవిధంగా నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అన్నారు.వాహనాలను అధిక వేగంతో ప్రమాదకరంగా డ్రైవింగ్ జనసంచారం ఎక్కువగా ఉన్నచోట రేసింగ్ చేసిన వారి పై చట్ట పరమైన చర్యలుతీసుకోబడును అన్నారు.వేడుకల పేరుతో మహిళలపట్ల ,ఇతర వాహనదారుల పట్ల అసభ్యకరంగా అమర్యాదగాప్రవర్తించకూడదు కొందరు వ్యక్తులు శుభాకాంక్షలు చెప్పే నెపంతో ఈవిటీజింగ్ స్నాచింగ్ చేయుటకు అవకాశాలు ఉండవచ్చును కనుక మహిళలు జాగ్రత్తగా ఉండవలెను పోలీస్ వారికి వెంటనే సమాచారం అందించాలి అన్నారు. రోడ్లపై ట్రాఫిక్ జామ్ చేసి కేకులు కట్ చేయడం అలా చేయకూడదు అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అన్నారు. డీజే లకు ఎలాంటి పర్మిషన్లు లేవు రోడ్ల పైన గాని రోడ్ల జంక్షన్ లో కానీ ఎలాంటి క్రాకర్స్ టపాకాయలు పేల్చరాదు అన్నారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా వినతులను నాణ్యతతో పరిష్కరించండి

**-సంతృప్తి చెందే స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారం. -పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 199 ఫిర్యాదులు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

ఆంధ్రప్రగతి నంద్యాల, డిసెంబర్ 30:
ప్రజా ఫిర్యాదులకు అత్యంత ప్రాముఖ్యత నిచ్చి ఫిర్యాదు దారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి చెందే స్థాయిలో ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి స్వీకరించిన 18 దరఖాస్తులను పరిష్కరించాలని... ఇందులో మూడు దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని, వీటిని కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ సేవా సర్వీసులను కూడా క్లియర్ చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు సంబంధిత డాక్యుమెంట్లను కూడా అప్లోడ్ చేయాలన్నారు.
ఫిర్యాదుల స్వీకరణకు ముందు జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ కార్యకలాపాలకు సంబంధించిన దస్త్రాలన్నీ ఈ - ఆఫీస్ ద్వారా సిగ్నేచర్ లేకుండా వస్తున్నాయని, ఈ - ఫైలింగ్ విధానంపై పూర్తిస్థాయి అవగాహన పొంది ప్రతి ఫైలు ఈ-ఆఫీస్ ద్వారానే రావాలన్నారు. రోజువారీ పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి అదేరోజు సాయంత్రంలోగా ప్రతికూల వార్తకు సంబంధించిన రీజయిన్డెర్ పంపాలన్నారు. జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి పారిశుధ్యం, ఇతర మౌలిక వసతులపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా కింద ఈనెల 31 వ తారీఖునే పెన్షన్లు పంపిణీ చేసేందుకు ముందుగానే నగదును డ్రా చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రెండు నెలలు తీసుకోకపోతే మూడో నెల మొత్తం పెన్షన్ పంపిణీ చేస్తామన్నారు. 14 మండలాలలోని 48 చెంచుగూడెంలలో ఆధార్ లేక అనేక సంక్షేమ పథకాల లబ్ధి పొందలేకపోతున్నారని ఆధార్ లేని గిరిజనులకు నోటరీ లేకుండా జనన ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ, తాసిల్దారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే అపార్ ఐడి జనరేషన్ కొరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా జనన ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బందికి నిర్దేశించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు





తీసుకోవాలని ఎంపీడీఓలను ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు**

1) నంద్యాల పట్టణానికి చెందిన వెంకటరమణ బొమ్మలసత్రంలోని నందిపైప్స్ నందు తాను 1999 వ సంవత్సరం నుండి 2022 వ సంవత్సరం వరకు పని చేసానని... ఏ కారణం లేకుండా నన్ను విధుల నుండి తొలగించారని, నాకు 5 నెలల జీతం, పిఎఫ్ మొత్తాలు ఇంత వరకు రాలేదని సంబంధిత బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

2)శిరివెళ్ళ మండలం కామినేనిపల్లెలో ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించిన పార్కింగ్ ప్రదేశంలో కొందరు అక్రమంగా రేకుల షెడ్డు నిర్మించుకుని రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారని సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ షెడ్లను తొలగించాలని కామినేనిపల్లే వాసులు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

3) ఆళ్లగడ్డ మండలం ఆర్.క్రిష్టాపురం గ్రామంలో దాదాపు 700 రేషన్ కార్డుదారులు ఉన్నారని వినియోగదారుల సౌకర్యార్థం మరో రేషన్ షాపు ఇవ్వవలసినదిగా కోరుతూ ఆర్.క్రిష్టాపురం గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 199 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విత్ఇన్ ఎస్-ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## హజరత్ సయ్యద్ గఫార్వలి సాహెబ్ దర్గా క్యాలెండర్ ను విడుదల చేసిన ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30: నంద్యాల పట్టణంలోని 6 వ వార్డు ఆత్మకూరు బస్టాండ్ దగ్గర ఉన్న హజరత్ సయ్యద్ గఫార్వలి సాహెబ్ దర్గా కమిటీ అధ్యక్షులు జియా ఆధ్వర్యంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హజరత్ సయ్యద్ గఫార్వలి సాహెబ్ దర్గా క్యాలెండర్ ను విడుదల చేయడం జరిగింది ... ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ క్యాలెండర్ ను రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉందని . దర్గా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు జియా గారు దర్గా అభివృద్ధి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 6 వార్డు టిడిపి ఇంచార్జి పల్లె వెంకటసుబ్బయ్య , గఫార్ , నిజాం, మదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30:
నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు సమస్యలు తెలపడానికి వాటి పరిష్కారం కోసం మంత్రి వద్దకు ప్రజలు వస్తున్న తరుణంలో ప్రజల వద్దకే వెళ్లే వారి సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సమస్యను వివరించి వాటిని పరిష్కరిస్తూ తోటి మంత్రులకు ఆదర్శప్రాయుడుగా నిలిచారని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను కొనియాడారు.

## గురు రాజా కోఆర్డినేటర్ కు జాతీయ అవార్డు

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30:
నంద్యాల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో ఉన్న శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కోఆర్డినేటర్ షేక్ బేగం కు సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డు లభించినట్లు సావిత్రిబాయి పూలే ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ దక్షిణాది ప్రైవేటు ఉపాధ్యాయులు అధ్యాపకుల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇచ్చే ఉపాధ్యాయ అవార్డుకు నంద్యాల శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల కోఆర్డినేటర్ షేక్ బేగం ఎంపికైనట్లు తెలిపారు. 2025 జనవరి 5వ తేదీన సావిత్రిబాయి పులే జయంతి సందర్భంగా గుంటూరులో ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేతుల మీదుగా ఈ



అవార్డును అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. 16 ఏళ్లుగా ఉపాధ్యాయురాలుగా సేవలు అందించడంలో ఆమె చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేసినట్లు తెలిపారు. జాతీయ అవార్డు ఎంపికైన షేక్ బేగం కు పాఠశాల డైరెక్టర్ షేక్షావల్లి రెడ్డి అభినందించారు.

# రెవెన్యూ అధికారుల చేతివాటం

## వందల ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లోకి..!

**కలెక్టర్ కి ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు తెలుగు విజయ్ కుమార్, ప్రతాప్ లు వినతి పత్రం**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30:
ప్రభుత్వ భూములు, పోరంబోకు భూములు, అన్యకృత భూములు, స్మశాన వాటిక భూముల వివరాలను ప్రజలకు తెలిసే విధంగా ప్రతి గ్రామ, పట్టణ, మండల సచివాలయాల్లోనూ , మండల రెవెన్యూ కార్యాలయంలోనూ, రిజిస్ట్రర్ల కార్యాలయాల్లోనూ సర్వే నంబర్ మరియు భూ విస్తీర్ణ వివరాలను చిత్రపటాల రూపంలో ప్రజలకు తెలిసే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలని మరి ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి విడిపించి దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులను నిర్వహించి రిటైర్మెంట్ అయినా ఆర్మీ జవాన్లకు ప్రభుత్వ భూములను కేటాయించాలని కలెక్టర్ కి ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు తెలుగు విజయ్ కుమార్, ప్రతాప్ లు వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ



నియోజకవర్గలలోని కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను, పోరంబోకు భూములను, వంక భూములను, స్మశాన భూములను గత ప్రభుత్వంలో మరియు ప్రస్తుత ప్రభుత్వంలో కూడా కబ్జాలు చేస్తూ రెవెన్యూ అధికారులతో రికార్డులలో ఆన్లైన్లో నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని, అయితే ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బందికి చెప్పిన, సిబ్బంది మాత్రం అధికారుల మాటలను పట్టించుకోకుండా వారికి నచ్చిన విధంగా వ్యవహరించడం, ప్రభుత్వ భూములను అధికారులే కొల్లగొట్టి అప్పనంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, కబ్జాదారులకు అప్పచెప్పుతున్నారు. పై అధికారులు మాత్రం కుర్చీలకు మాత్రమే పరిమితమై చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వ భూములు, చెరువు భూములు, పోరంబోకు భూములు ,వంక భూములు,స్కూల్, కాలేజీ ల చుట్టూ ఉన్న స్థలాలు, ఇలా వందల ఎకరాల భూములు కబ్జా చేసిన వాటిపై ఇంతవరకు అధికారులు చర్యలు తీసుకోలేదు.గత ప్రభుత్వంలో ఫ్రీ హోల్డ్ కింద ఎకరాల భూములను ఆన్లైన్లో ఎక్కించి రిజిస్ట్రేషన్లు చేసుకుని కోట్ల రూపాయలకు భూములను కబ్జాదారులు అమ్ముకుంటునారు.ఇప్పుడున్న తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అయినా ఇటువంటి వాటిపై చర్యలు తీసుకోలేదు అధికారులు కూడా ఏమాత్రం పట్టించుకోకుండా తుతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ కబ్జాదారుల కబంధ ఆస్తాల నుంచి విడిపించి దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసే రిటైర్మెంట్ అయ్యి వచ్చిన ఆర్మీ జవాన్లకు భూములను కేటాయించాలని మరి అధికారులకు చేత కాకపోతే చట్టపరంగా న్యాయం జరిగే విధంగా పోరాటం చేస్తామని వారు తెలియజేశారు..ఈ కార్యక్రమం లో వనము వెంకటాద్రి పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు..!

**-30 పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.**

**-న్యూ ఇయర్ వేడుకలు సంతోషంతో జరుపుకోవాలి. -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 30:
కొద్ది రోజుల్లో 2024వ సంవత్సరం ముగిసిపోనుంది. కొత్త ఏడాదికి 2025 కు గ్రాండ్గా వెల్కమ్ చెప్పడానికి నంద్యాల జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ను జరుపుకోవడానికి యువత సమాయాత్తమౌతోంది. ఈ సందర్భంలో నంద్యాల జిల్లా పరిదిలో న్యూ ఇయర్ వేడుకలకు సంబందించి ఈ క్రింది తెలిపిన నిభందనలను పాటించి పోలీస్ వారికి సహకరించవలసినదిగా జిల్లా పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. న్యూ ఇయర్ ఈవెంట్స్ జరుపుకునేవారు ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలి.మరియు సిసి కెమరాల పర్యవేక్షణ తప్పనిసరి.నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ ఆరోగ్య కరమైన వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లా అంతట 30 పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున ప్రజలందరూ పోలీస్ నిబంధనలు పాటించాలని మరియు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10 గం.,ల తరువాత వాడరాదు (సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం).

రాత్రి 10 గంటల తరువాత పోలీసులు వాహనల తనిఖీ చేపట్టనున్నందున ఆత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ముఖ్యమైన జంక్షన్లు అదే విధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్లు వేయడం జరుగుతుందని తెలిపారు.



మేగజైన్స్, హొర్డింగ్స్ లలో అశ్లీలత కల్గిన పోస్టర్లు గాని ప్రకటనలు గాని వేడుకలకు సంభందించి చేయరాదు.వేడుకలలో అశ్లీల నృత్యాలు, చర్యలు, సినిమాలు, అశ్లీల సంజ్ఞలు ఆనుమతించబడవు.

అవుట్- డోర్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో డీజే సౌండ్ బాక్సులు, బాణాసంచాను కాల్చడానికీ అనుమతి ఇవ్వట్లేదని స్పష్టం చేశారు.

మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటాయని తెలిపారు.

వైన్ షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మోటార్ బైక్ ల సైలెన్సర్ తీసివేసి ఆదిక శబ్దం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదు.

మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదు.

వాహనాలపై ఆదిక వేగంతో మరియు ప్రమాదకరమైన డ్రైవింగ్ చేయరాదు.

డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని , బైక్ రేసర్లపై నిఘా ఉంచుతామని అన్నారు.

ఆకతాయిలు మితిమీరి ప్రవర్తించే యువతను, రోడ్ లపై చిందులు తొక్కే మందుబాబులను, ఇష్టానుసారంగా వాహనాలను నడిపే వారిని చిత్రీకరించేందుకు వీడియో కెమేరాలు మరియు డిజిటల్ కెమేరాలు ఉపయోగిస్తున్నాము.

శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని, పోలీసులకు సహకరించాలని సూచించారు. పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని వివరించారు. ప్రత్యేక పోలీసు బృందాలను నియమిస్తామని అన్నారు.తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని,నిబందనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

పై నిభందనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలు అందరూ సంతోషంతో జరుపుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 31 డిసెంబర్ 2024

# సంక్షేమ హాస్టల్ సమస్యల్ని గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

**-రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న కాస్మోటిక్ మెస్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలి.**

**పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 30: విజయవాడలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ కార్యాలయం లో అధికారికి పై డిమాండ్లపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి ఆరు నెలలు గడిచిన ఇప్పటివరకు సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని వారు ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న హాస్టల్ వార్డెన్ పోస్టులు, కుక్కు వాచ్మెన్ పోస్టులు భర్తీ చేయాలి వారు డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో నివసిస్తున్న హాస్టల్ విద్యార్థుల కోసం సొంత భవనాలు నిర్మించాలి వారు తెలిపారు. పెరుగుతున్న



ధరలకు అనుగుణంగా మెస్ మరియు కాస్మోటిక్ చార్జీలను పెంచాలి పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి హాస్టల్లో లైబ్రరీలు మరియు కంప్యూటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని , వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు టూటర్స్ పెట్టి నియమించాలని వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మంచాలు జమ్మూకానాలు దుప్పట్లు స్వెటర్లు దోమల తెరలు పెట్టెలు కంచాలు గ్లాసులు పుస్తకాలు సబ్బులు మరియు శానిటరీ సీసాలు ఇతర సామాగ్రి ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ నందు మెనూ అమలు జరిగే లాగా అధికారుల పర్యవేక్షణ ఉండాలి అలాగే నెలవారీగా పేరెంట్స్ సమావేశాలు నిర్వహించాలని , గత ప్రభుత్వం లో ఇచినల్యాప్టాప్లు, బయోమెట్రిక్లు పనిచెయ్యడం నూతన సామాన్లు అందజేయాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమస్ లో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే పిడిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు మణికంఠ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నారీ..మొగించినది విజయ భేరి..!



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30: దక్షిణాది ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లకు నంద్యాలకు చెందిన బాల అకాడమీ విద్యాసంస్థ ప్రదానోపాధ్యాయురాలు ఎం. మాధవీలత ఎంపికయ్యారు 2025 జనవరి 5న జరిగే సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా ఆమె పేరుతో ఈ జాతీయ ప్రతిభా అవార్డు ఇవ్వనున్నారు. గుంటూరు లో ఏర్పాటు చేసే సభలో ఎమ్మెల్సీ కె. ఎస్ లక్ష్మణ రావు తదితర పెద్దల చేతుల మీదగా ఇవ్వనున్నట్లు ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగయ్య తెలిపారు.

**ఉత్తమ ప్రతిభావంతురాలు**

నంద్యాలకు చెందిన బాల అకాడమీ విద్యాసంస్థ ప్రధానోపాధ్యాయురాలుగా 20 సంవత్సరాలుగా పని చేస్తూ ఉత్తమ నాణ్యత ఆధునికత తో కూడిన విద్యావిధానాన్ని విద్యార్థులకు అందిస్తున్నారు. బచ్ పన్ ఆక్టివిటీ అనే సరికొత్త సృజనాత్మకతో కూడిన విద్యను మొదటి సారిగా ప్రారంభించి, కొనసాగిస్తూ, సాధారణ ప్రతిభకల్గిన విద్యార్థులు సైతం మొదటి ర్యాంకులు తెచ్చేలాగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో ఆమె చేస్తున్న నిర్విరామ కృషిని, సేవలను, క నబరచిన అంకితభావాన్ని, స్పూర్తిని గుర్తించిన దక్షిణాది ప్రైవేట్ ఉపాధ్యాయుల అధ్యాపకుల ఆర్గనైజేషన్ నిర్వాహకులు వీరిని గౌరవించి సావిత్రి భాయి పూలే జేతీయ ప్రతిభ అవార్డును ఇవ్వనున్నారు.

# దొంగతనము, దోపిడి, కేసులో ముద్దాయి అరెస్టు

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 30: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు, నంద్యాల డి.ఎస్.పి శ్రీనివాస రెడ్డి ఆద్వర్యంలో నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్.ఈశ్వరయ్య సి సి ఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, ఎస్సై గంగయ్య యాదవ్ మరియు సిసిఎస్ సిబ్బంది హెచ్ సి ఎస్.చంద్ర శేఖర్, ఇబ్రాహిం, యేసుదాసు పి సి ఎస్ గంగారం, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, నాగరాజు మాలిక్ బాష, ఇస్మాయిల్ లు 2016 వ సంవత్సరము నుండి ఇప్పటి వరకు నంద్యాల జిల్లా మరియు గుంటూరు జిల్లా పోలీసు స్టేషన్ల పరిధిలలో దొంగతనాలు దోపిడులు గ్యాంగ్ రేప్ లకు పాల్పడుతు పోలీసులకు దొరకకుండా తప్పి%శీ%చుకొని తిరుగుతున్న గడివేముల మండలము కరిమద్దెల గ్రామమునకు చెందిన చెంచు దాసరి సుంకన్న ఏ తోల్లోడు సన్నాఫ్ చెంచు దాసరి ఎఱ్ఱన్నఏ నట్టన్న, వయస్సు: 42సం: నారపురెడ్డి కుంట గ్రామము, బండి ఆత్మకూర్ మండలము అను అను అతనిని ఈ దినము అనగా 30.12.2024 వ తేదిఉదయము 11.00 గంటల సమయములో నంద్యాల జిల్లా, నంద్యాల మండలము,ఆటో నగర్ వద్ద అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 3 తులముల బంగారు నల్ల పూసల దండ, ఒక జత కమ్మలు, వాటి బరువు సుమారు 8 గ్రాములుఉండినవి.వాటి విలువ సుమారు Rs2,50,000/- సీజ్ చెయ్యడమైనది. ముద్దాయి పారి పోవు క్రమములో ముద్దాయి మరియు నంద్యాల తాలూకా హెచ్ సి -339 డి. సామి నాయక్ గారు క్రిందపడి ఇద్దరికీ ఎడమచేతికి వాపుడు గాయములు అయినవి, సదరు ముద్దాయి మరియు అతని అనుచరులతో కలిసి నంద్యాల చుట్టూ పక్కల గ్రామములలో రాత్రి సమయములలో దొంగతనములకు, దోపిడీలకు పాల్పడుతూ, వచ్చిన సొమ్మును సమానముగా పంచుకొనేవారు వీరు గతంలో నంద్యాల జిల్లా లోని నంద్యాల తాలూకా, పాణ్యం, మహానంది, పాములపాడు మరియు బండిఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిదిలలో సుమారు 11 దొంగతనం,2 దోపిడి కేసులలో మరియు గుంటూరు జిల్లాలో కూడా 2 దారి దోపిడి, ఒక గ్యాంగ్ రేప్ చేసినారు, ఇతనితో పాటు గుంటూరు జిల్లాలో దారి దోపిడి, గ్యాంగ్ రేప్ చేసిన (1) ఆకుల లింగమయ్య, (2) దాసరి ఓబులేసు (3) దాసరి లింగమయ్య (4) ఇండ్ల రమణ లకు మేడికొండనురు పోలీసు స్టేషన్ పరిధిలో యావజ్జీవ శిక్ష పడినదని,ఈదలపాడు పోలీసు స్టేషన్ పరిధిలో రెండు కేసులలో ఒక్కొక్క కేసులో7 సంవత్సరముల శిక్ష పడింది,ఇతను ఎవరికి దొరకాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు.

ఈ సందర్భంగా కర్నూల్ డి ఐ జి కోయ ప్రవీణ్ కుమార్, నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల అదనపు ఎస్పి యగంధర్ బాబు నిందితుని అరెస్ట్ లో కీలక పాత్ర పోషి%శీ%చిన పోలీస్ అధికారులను మరియు వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించడమైనది.

# సమస్యలపై పోరాటాలకు ప్రజలను సిద్ధం చేయాలి

**-సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం లో సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30: నంద్యాల పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్నా పలు రకాల సమస్యలపై ప్రజలను సమీకరించి పోరాటాలకు సిద్ధం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం నంద్యాల పట్టణం లోని ఎన్ జి ఓ కాలనీ లో ఉన్న సిపిఎం కార్యాలయం లో పట్టణ ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టి. రమేష్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో స్థానిక, వార్డులలో నెలకొన్న సమస్యలపైన అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఎన్నికల ముందు నంద్యాల అభివృద్ధి కీ ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీల అమలు కనపడటం లేదని, వాటి అమలుకు ప్రజా ప్రతినిధుల పైన ఒత్తిడి తేవాలని సిపిఎం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.నంద్యాల పట్టణానికి అధిక నిధులు కేటాయించి, డ్రైనేజి రోడ్ల సమస్యలు లేకుండా చూడటంతోపాటు వచ్చే వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ప్రజా ప్రతినిధులను అధికారులను కోరారు.తెలుగుదేశం నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల పైన విద్యుత్ చార్జీలను మరింత పెంచబోతుందని అందుకు నిరసనగా ప్రజలను సమీకరించాలన్నారు. కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు, పట్టణ కార్యదర్శి దర్శనం లక్ష్మణ్, కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్,వెంకట లింగం,పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు ,పట్టణ కమిటీ సభ్యులు శివ, జైలాన్,ఐద్వా జిల్లా అధ్యక్షులు నిర్మల, మహిళలు శివమ్మ షమీమ్ సుభద్ర ,లతో పాటు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న టెక్నాలజీతో రూపం మార్చుకుంటున్న నేరం

**అందుకు అనుగుణంగా పోలీసులకు అత్యాధునిక శిక్షణ**

**సచివాలయంలో సమీక్షించిన మంత్రి అనిత**



అమరావతి,డిసెంబర్30ఆంధ్రప్రగతి : టెక్నాలజీ పెరుగుతూ నేర స్వరూపం మార్చుకుంటున్న నేపథ్యంలో పోలీసులకు తగిన శిక్షణ కేంద్రాల ఏర్పాటుపై సమాలోచనలు చేస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఏపీ సచివాలయంలో సోమవారం సమీక్ష సమావేశం జరిగింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్తో కలిసి హోంమంత్రి సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆంధప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, నిధుల గురించి ఈ సమావేశంలో చర్చించారు. పోలీస్, అగ్నిమాపక సేవలు, జైళ్లు, విపత్తునిర్వహణ, జిల్లా సైనిక సంక్షేమానికి సంబంధించిన కేంద్ర పథకాల నిధులు రాబట్టడంపైనా మాట్లాడారు. కేంద్ర హోం శాఖకు చెందిన పార్లమెంటరీ కమిటీలో సభ్యుడిగా ఎంపీ కేశినేని శివనాథ్ ఉన్నారు. పోలీస్,్గ÷ర్ సర్వీస్, జైళ్లు, డిజాస్టర్ మేనేజ్మెంట్, జిల్లా సైనిక్ వెల్ఫేర్కి రావాల్సిన పెండింగ్ నిధులపై చర్చించారు. ఈ సమీక్షకు హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి , ఐజీ విజయకుమార్, 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ, ఎస్పీ ఎస్ఐబీ, గీతాదేవి, జైళ్ల శాఖ అడిషనల్ ఎస్పీ రఘు, డీజ్గీ÷ర్ మాదిరెడ్డి ప్రతాప్, విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్, రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బ్రిగేడైర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.రాష్ట్రంలో పోలీస్ స్టేషన్లు, జైళ్ల అభివృద్ధి ఇంకా జరగాల్సి ఉందని..అలాగే రాష్ట్రానికి గ్రేహౌండ్స్, అప్పా సంస్థలు రావాల్సి ఉందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం నుంచి 118 సంస్థలు రావాల్సి ఉందని... ఈ అంశాలపై దృష్టి పెటామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పెండింగ్లో ఉన్న నిధులు, రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సిన కేంద్ర సంస్థలను తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. త్వరలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను హోం మంత్రి అనిత రాష్ట్ర పోలీసు అధికారులతో కలుస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణం విడుదల చేయాలి

**-ఏపి స్టూడెంట్స్ జెఎసి రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30: నంద్యాల పట్టణంలో నంద్యాల జిల్లా ఏపీ స్టూడెంట్స్ జేఏసీ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు వేణు మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్తార్ భాష రాయలసీమ జిల్లాల ఇన్చార్జ్ ఉత్తన్నకుమార్ హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించినటువంటి ఫీజు రీయింబర్స్ మెంట్, మరియు వసతి దీవన కు, సంబంధించి 2900 వందల కోట్లు బకాయిలు పెండింగ్లో ఉండటం వల్ల విద్యార్థులు కళాశాల యొక్క వేధింపులు వల్ల చదువుకోలేక నలిగిపోతున్నారని, ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు వీటిని చెల్లించి విద్యా వ్యవస్థకు తోడ్పాటు అందించాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పి తెలియజేశారు.లేని పక్షంలో ఏపీ స్టూడెంట్స్



జేఏసీ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చెప్పి హేమాద్రి యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్తార్ భాషా తెలియజేస్తూ విద్యార్థులకు స్కాలర్ షిప్స్ మరియు సంక్షేమ హాస్టల్ కు సంబంధించి మెస్ కాస్మోటిక్ చార్జెస్ సంబంధించిన బిల్లులు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రస్తుతం ఇస్తున్నటువంటి చార్జెస్ ఏం మాత్రం సరిపోక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, కాబట్టి వారి యొక్క మెస్ చార్జీ బిల్లులు కూడా పెంచాలని చెప్పి డిమాండ్ చేశారు.అంతేకాకుండా నంద్యాల జిల్లా అధ్యక్షులు వేణుమాధవ్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ స్టూడెంట్స్ జెఎసి విద్యా సమస్యల పోరాటంలో అలుపెరుగని పోరాటం చేస్తుందని తెలియజేస్తూ ఈ రాష్ట్రంలో ప్రాథమిక విద్య తో, పాటు ఉన్నత విద్యను కూడా సరైన గాడిలో పెట్టాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పైన ఉందని మరోసారి గుర్తు చేశారు అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని యూనివర్సిటీలో ఖాళీగా ఉన్నటువంటి ప్రొఫెసర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని యూనివర్సిటీల్లో వారికి వారే సొంతంగా పీజీసెట్ మరియు రీసెట్ సొంతంగా నిర్వహించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రస్తుతం ఉన్న ఒకే విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని వేణుమాధవ్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా పట్టణ అధ్యక్షులు శ్రీహరి మరియు శ్రీరామ్, మోహ,న్ రమేష్ ,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆ భూములకు మహానందీశ్వరుడే యజమాని

ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 30: ఆ భూములకు మహానందీశ్వరుడే యజమాని అని రెవెన్యూ వర్గాలు పేర్కొంటున్నాయి. మహానందీశ్వర స్వామి దేవస్థానానికి చెందిన వ్యవసాయ భూమి మండలంలోని తమ్మడపల్లె రెవెన్యూ పరిధిలో దాదాపు పది ఎకరాలు ఉన్నట్లు రెవెన్యూ మరియు ఆలయ వర్గాలు గుర్తించాయి. సర్వే నెంబరు 303 నందు 8.74 మరియు 314 నందు1.28 ఎకరాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. సదరు భూములను అనకల మరియు కుమ్మర వారికి సర్వీస్ ఇనాం కింద గతంలో దేవస్థానం వారు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కానీ ఈ భూములకు మేమే యజమానులమని వాటికి సంబంధించి పట్టాదారు పాసు పుస్తకాలు సృష్టించడమే కాక బ్యాంకుల్లో మార్ట్ గేజ్ చేసి రుణాలు పొందినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. నిజానికి సదరు భూములు కు సంబంధించి ఈనామ్



సర్వీస్ దారులు కేవలం ఆ భూముల్లో ఫల సహాయం మాత్రమే సేకరించుకోవాల్సి ఉంటుంది. రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆర్ ఎస్ ఆర్ మహానందీశ్వర స్వామి దేవస్థానం యజమానిగా ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో నమోదయి ఉన్నట్లు రెవెన్యూ వర్గాలు పేర్కొన్నాయి. ఆలయ అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఆ భూమిని స్వాధీనంలోకి త్వరలో తీసుకోనున్నట్లు సమాచారం. సదరు భూములకు సంబంధించి పట్టాదారు పాసుపుస్తకాలు మరియు బ్యాంకులో రుణాలు పొందడానికి ఒక ప్రజా ప్రతినిధి కీలక భూమిక పోషించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ సదస్సులో బండారం బయటపడినట్లు విశ్వాసనీయ సమాచారం. ఇంతకు పట్టాదారు పాసుపుస్తకాలు పొందడానికి భారీ మొత్తంలో చేతులు మారినట్లు ఆరోపణలు , విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిజా నిజాలు మహానందీశ్వరునికే ఎరుక. మహానందీశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి నల్లకాలువ శ్రీనివాసరెడ్డి వీటికి సంబంధించి సమాచారాన్ని జేసీ మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని పోవడంతో ఆ భూముల స్వాధీనానికి సంబంధించి లైన్ క్లియర్ అయినట్లు సమాచారం.

# రుణాల గవేతదారులపై చర్యలేవీ !!



మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశాన్ని దాటిన పలువురు బ్యాంక్ రుణాల ఎగవేతదారులను ఇప్పటికీ పట్టుకోలేక పోయారు. విజయమ్ మాల్యా,నీరవ్ మోడీ వంటివారు విదేశాల్లో తలదాచుకుని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. రుణాలను ఎగవేసి నింపాదిగా దేశం దాటినా వారిని వెనక్కి రప్పించలేక పోయారు. అప్పులు చేసి ఎగవేసి, దేశం విడిచిన వారి బతుకులే హాయిగా ఉన్నాయి. దేశంకోసం కష్టపడి పనిచేస్తూ ఉన్న ప్రజలు మాత్రం పన్నుల ఊబిలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. పన్నులు, ధరల భారతంతో దేశం అతలాకుతలం అవుతోంది. దివంతగత ప్రధాని మన్మోహన్ పదేళ్ల కాలం నాటి పరిస్థితితులకు మోడీ పదేళ్ల పాలను తేడాను గమనిస్తే ..ధరలు, పన్నులు ఎంతగా పెరగాయో గమనించవచ్చు. ఆర్‌బిఐ అందించిన లెక్కల ప్రకారమే 2020లో 2,154 గా ఉన్న ఉద్దేశపూర్వక ఎగవేతదారులు 2024కి వచ్చేసరికి 2,664కు పెరిగిపోయారు.

బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేసే కార్పొరేట్ల నుంచి వాటిని రికవరీ చేయడానికి బదులు, ఈ కంపెనీలకు ప్రతి యేటా లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తోంది. అదే సమయంలో దేశానికి అన్నం పెట్టే రైతులు సంక్షోభంలో ఉన్నారు, వారి రుణాలను మాఫీ చేయమంటే కుదరదు పొమ్మంటోంది. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లకు ప్రజల సొమ్ము దోచిపెట్టడం వల్ల బ్యాంకులకు కలిగే నష్టాలను భర్తీ చేసేందుకు డిపాజిట్లపై వడ్డీ రేట్ల తగ్గింపు, మినిమమ్ బ్యాలెన్స్ లేకుంటే పెనాల్టీలు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే రుణాలపై అధిక వడ్డీ వసూలు వంటి పద్ధతులు అవలంభిస్తున్నాయి. బ్యాంకులను ముంచేస్తున్న వారిపై మాత్రం ఎలాంటి క్రిమినల్ ప్రొసీజర్స్ ఉండడం లేదు. బ్యాంకులకు వీరు ఎగ్గొట్టిన మొత్తం ఈ కాలంలో లక్షా 52 వేల 860 కోట్ల రూపాయల నుంచి లక్షా 96 వేల కోట్ల 441 కోట్ల రూపాయలకు చేరింది. ఇదంతా సామాన్యులు బ్యాంకుల్లో చేసుకున్న డిపాజిట్ల సొమ్మే. ఇప్పటికీ బ్యాంకు మొత్తం డిపాజిట్లలో 75 శాతం దాకా సామాన్యుల నుంచి సేకరించినవేనని ఆర్‌బిఐ నివేదికలే చెబుతున్నాయి. సామాన్యులు దాచుకున్న సొమ్మును లూటీ చేస్తున్న ఆర్థిక నేరగాళ్లలో చాలా వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సన్నిహితులైన వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలే. ఈ రుణ ఎగవేతదారుల్లో చాలా మంది నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినవారున్నారు. ఇటువంటి వారిని శిక్షించాల్సిన ప్రభుత్వం, ఆర్‌బిఐలే వారికి రక్షణగా ఉంటున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి డిపాజిటర్లు పొదుపు చేసిన సొమ్ము ఉద్దేశపూర్వక ఎగవేతదారుల పాలవుతోంది. బ్యాంకులకు రుణబకాయిలు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఎగవేసే క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లు మోడీ ఏలుబడిలో రోజురోజుకూ పెరిగిపోతున్నారు. 2023 జూన్ 3న ఆర్‌బిఐ జారీ చేసిన సర్క్యులర్‌లో ఉద్దేశపూర్వక ఎగవేతదారులు, ఆర్థిక మోసాలకు పాల్పడినవారితో రాజీ ఒప్పందాలు కుదుర్చుకోవాలని బ్యాంకులకు సూచించింది. 2016లో తీసుకొచ్చిన దివాలా కోడ్ బ్యాడ్ లోన్స్‌ను థర్డ్ పార్టీకి విక్రయించాలని బ్యాంకులను ఆదేశిస్తోంది. మాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా దాఖలు చేసిన అర్జీకి ప్రతిస్పందనగా టాప్ 100 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారుల వివరాలను ఆర్‌బిఐ వెల్లడించి చేతులు దులిపేసుకుంది. 2018లో దేశం విడిచి పారిపోయిన నీరవ్‌మోడీకి చెందిన గీతాంజలి జెమ్స్ బ్యాంకులకు రూ.8,516 కోట్లు బకాయి పడింది. ఇదే అత్యధిక మొత్తం ఎగవేతదారుగా ఉంది. ఇప్పుడే కాదు, ఇంతకుముందు కూడా అది భారీగా రుణాన్ని ఎగవేసింది. ఎన్ని సార్లు ఎగవేసినా ఏమీ కాదు అన్న వాతావరణాన్ని ప్రభుత్వమే కల్పించాక ఎగవేత దారులు పెరగకుండా ఎలా ఉంటారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాఫీ చేసిన రుణాలు అక్షరాలా 16.11 లక్షల కోట్ల రూపాయలు. అంతకుముందు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పదేళ్లలో మాఫీ చేసినదాంతో పోల్చితే ఇది ఎనిమిది రెట్లు ఎక్కువ. వామపక్షాల ఒత్తిడి ఫలితంగా యుపిఎ-1 ప్రభుత్వం అప్పట్లో రూ. 60 వేల కోట్ల మేర వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తే ఇది దండగమారిన చర్యగా గగ్గోలు పెట్టిన 'ప్రధాన స్రవంతి మీడియా' ఈ రుణ ఎగవేతలపై ఒక్క ముక్క కూడా ప్రస్తావించడం లేదు. అమెరికా లాంటి దేశాల్లో పారుబకాయిలు ఒక శాతం కంటే తక్కువగా ఉంటే భారత్‌లో ఇది 7.85 శాతంగా ఉన్నాయి. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో వ్యవసాయ రంగానికి 40 శాతం ఇవ్వాలి. కానీ, 12 శాతానికి మించి ఇవ్వడం లేదు. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్ల పట్ల వున్న ప్రేమ వ్యవసాయంపై మోడీ ప్రభుత్వానికి లేదనడానికి ఇదొక నిదర్శనం. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒక వైపు ప్రైవేటీకరిస్తూ, ఇంకో వైపు ఉన్న బ్యాంకులను కూడా దివాలా తీయించే చర్యలు ప్రభుత్వం చేపడుతోంది. దీనికి వ్యతిరేకంగా బ్యాంకు సిబ్బంది పలుమార్లు సమ్మె చేసినా ప్రభుత్వం లెక్కచేయడం లేదు. ఈ స్థితిలో బ్యాంకులకు పెద్ద యెత్తున రుణాలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారి నుంచి తిరిగి రాబట్టేలా చూసేందుకు బ్యాంకు ఉద్యోగులతోబాటు ప్రజలు పెద్దయెత్తున ఉద్యమించాలి. ఆర్థిక నేరగాళ్లను బోనులో నిలబెట్టాలి. అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థపై భారం తప్పుతుంది. ఇకపోతే పన్నుల విధానం సవరించకుండా ముందుకు సాగలేం. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. రూపాయి విలువ రోజురోజుకూ దిగజారుతోంది. ఈ పరిస్థితిలో పివి అనుసరించిన మార్గం మేరకు మరో ఆర్థికవేత్త రావాల్సి ఉంది. అప్పుడే భారత్ ఆర్థికరంగం పురోగమించగలదు.

# జమిలి ఎన్నికల కోసం వైకాపాలో తొందర

## -త్వరగా అధికారం దక్కుతుందనే ఆశ -కూటమి ప్రభుత్వం విఫలమైందన్న ప్రచారం

అమరావతి,: సమిలి ఎన్నికలు త్వరగా రావాలని మోడీకన్నా..జగనే ఎక్కువగా కోరుకుంటున్నారు. ఎంత త్వరరగా ఎన్నికలు వస్తే తాను అంత త్వరగా సిఎం అయిపోతానని కలలు కంటున్నారు. అందుకే విద్యుత్ ఉద్యమంతో అడుగులు వేశారు. ఈప్రభుత్వంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నారని విమర్శలకు పదును పెట్టారు. సమిలి ఎన్నికలు వస్తే కూటామి ప్రభుత్వం కూలి పోవడం ఖాయమని పార్టీ నేతలు బహిరంగంగానే ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి కేవలం ఆరు నెలలు మాత్రమే అయ్యింది. చేసిన అప్పులను,తప్పులను వెలికి తీసే ప్రయత్నంలో గత వైకాపా అవినీతి భారీగా బయటపడుతోంది. ఈ క్రమంలో వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి సార్వత్రిక ఎన్నికల యుద్ధంలో ఘోర పరాజయం తర్వాత మరో యుద్దానికి సిద్ధం కావాలంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మళ్లీ శాసనసభ ఎన్నికలకు నాలుగున్నరేళ్ల సమయం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సైతం దాదాపు మరో ఏడాది సమయం ఉంది. ప్రస్తుతం ఎన్నికల సమయం కాకపోయినా ప్రభుత్వంపై యుద్దానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వైసిపి కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జగన్ అడుగులు వేస్తున్నారు. అదే సమయంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి



ఆరు నెలలు పూర్తి చేసుకున్న క్రమంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల విశ్వాసం కోల్పోయిందని విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లు చర్చ జరుగుతున్న వేళ వైసీపీ నేతలు మాత్రం ప్రభుత్వంపై విమర్శలతో ముందుకు సాగుతున్నారు. ఓ వైపు విద్యుత్ రంగం దివాళా, బియ్యం కుంభకోణం వంటివన్నీ బయటపడుతున్నాయి. ఆనాటి మంత్రుల అవనితి తన్నుకు వస్తోంది. ఈ క్రమంలో వైసీపీ సీనియర్లు ఒక్కొక్కరు వైసీపీకి గుడ్‌బై చెబుతున్నారు. వలసలను నివారించడంలో జగన్ విఫలమయ్యారనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు.. వారిని చురుకుగా ఉంచేసేదుకు జగన్ తన వంతు ప్రయత్నాలు ప్రారంభించారు. లడ్డూ వివాదంతో జగన్‌పై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిన తరవాత ఇప్పుడు విద్యుత్ కొనుగోళ్లు, బియ్యం దాటించడం వంటి కుంభకోణాలు వెన్నాడుతున్నాయి. దీని నుంచి బయటకు వచ్చేందుకు, ప్రజల దృష్టిని మరల్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. త్రలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. ఈ ఎన్నికలకు కేడర్‌ను సిద్ధం చేసేందుకు జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. వరదల సమయంలో ప్రభుత్వం వ్యవహారించిన తీరును, సహాయక చర్యలను రాష్ట్రం మొత్తం ప్రశంసిస్తే జగన్ మాత్రం ఇప్పటికీ విమర్శిస్తూనే ఉన్నారు. అసత్య ఆరోపణలు చేయడం ద్వారా జగన్ తన ఇమేజ్‌ను మరింత దిగజార్చు కుంటున్నారు. ఆరు నెలలు కాకుండానే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడం ద్వారా జగన్ తొందరపడుతున్నారు.ప్రభుత్వ పాలన నచ్చకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన తీర్పునిస్తారు. విపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తుందనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. అందుకేనేమో జమిలితో కూటమి మఠాష్ అన్న రీతిలో నేతలు ప్రచారం చేసుకుంటున్నారు.

# మరో ఏడు రోజులు.. సజ్జల కుమారుడు సేఫ్!



వైసీపీ ప్రధాన కార్యదర్శి, గత వైసీపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవ రెడ్డి అరెస్టు సహా చర్యలను ఏపీ హైకోర్టు మరో ఏడు రోజుల వరకు వాయిదా వేసింది. ప్రస్తుతం మధ్యంతర ఉత్తర్వులపై ఉన్న సజ్జల భార్గవ రెడ్డికి సదరు మధ్యంతర ఉత్తర్వులను మరో ఏడు రోజుల వరకు హైకోర్టు పొడిగించింది. దీంతో పోలీసులు ఆయనపై చర్యలు తీసుకోకుండా.. సేఫ్ అయినట్టే. తాజాగా సోమవారం ఏపీ హైకోర్టులో సజ్జల భార్గవరెడ్డి కేసు విచారణకు వచ్చింది. తనపై నమోదు చేసిన అన్ని కేసులను కొట్టివేయాలని ఆయన కోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టారంటూ భార్గవ రెడ్డిపై పోలీసులు కేసులు పెట్టారు. వైసీపీ సోషల్ మీడియా ఇంచార్జ్‌గా ఉన్న సమయంలో(ఇప్పుడు కాదు) ఆయన అనైతిక పోస్టులను ప్రోత్స హించారన్నది ప్రధాన అభియోగం. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా నాలుగైదు జిల్లాల్లో పోలీసులకు ఫిర్యాదులు రావడంతో వారు కేసులు నమోదు చేశారు. తొలుత ఈ కేసులు అన్నీ ఒకే అంశానికి చెందినవి కావడంతో అన్నీ కలిపి విచారించాలని ఒకే ఎఫ్ ఐఆర్‌గా పరిగణించాలని భార్గవ రెడ్డి పిటిషన్ వేశారు. ఆతర్వాత.. దీనిని అసలు కొట్టివేయాలని కోరుతూ మరో పిటిషన్(క్వాష్) దాఖలు చేశారు. అదేవిధంగా అరెస్ట్ చేయకుండా రక్షణ కల్పించాలని కోరారు. దీనిపై గతంలోనే రెండు సార్లు విచారించిన కోర్టు.. భార్గవ రెడ్డిని అరెస్టు చేయొద్దని, తదుపరి చర్యలు కూడా తీసుకోవద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా జరిగిన విచారణలోనూ మధ్యంతర ఉత్తర్వులను మరో 7 రోజులపాటు పొడిగించారు. అయితే.. సజ్జల దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరఫున న్యాయవాది కోర్టుకు విన్నవించారు. తదుపరి విచారణ వచ్చేనెల 7కు వాయిదా వేశారు. దీంతో వచ్చే నెల వరకు సజ్జల సేఫ్ అయ్యారన్న మాట. తర్వాత ఏం జరుగుతుందో చూడాలి.

# ఊరిస్తున్న మంత్రివర్గ విస్తరణ

## ఏడాదైనా కనికరించని కాంగ్రెస్ అధిష్ఠానం -నిరాశలో ఆశావహులు

హైదరాబాద్,డిసెంబర్30ఆంధ్రప్రగతి : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నది. తర్వాత మంత్రి వర్గ విస్తరణ రేపుమాపు ఉంటుందంటూ ఏడాదికాలంగా వినిపిస్తున్నా..ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటనా లేదు. ఢిల్లీకి ఎన్ని చక్కర్లు కొట్టినా సిఎం రేవంత్‌కు మోక్షం కలగడం లేదు. ఆయన అభ్యర్థనలను అధినేతలు పట్టించుకోవడం లేదు. మంత్రి పదవిపై ఎమ్మెల్యేలు ఎన్నో ఆశలు పెట్టుకోగా..

సాగదీత పరిస్థితిలో రోజుకొకరు తెర మీదకు వస్తున్నారు. రేసులో నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆందోళనలు చేస్తున్నారు.త్వరలో మంత్రివర్గ విస్తరణ అంటూ వార్తలు వస్తుండడం..టీవీ సీరియల్‌ను తలపిస్తున్నాయని ఆ పార్టీ నేతలే గుసగుసలాడుకోవడం గమనార్హం.మంత్రి పదవిని ఆశిస్తున్న వారంతా కళ్లలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలు తీవ్రంగా ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఏడాదిగా ఇదే విషయమై ఢిల్లీ దాకా పైరవీలు చేస్తున్నారు. రోజుకొకరు తెర మీదికి వచ్చి మంత్రి పదవిని ఆశిస్తున్న నేపథ్యంలో పోటీ రోజురోజుకూ పెరుగుతున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఆశించడం తప్పేం కాదన్నట్లుగా ఏఐసీసీ దాకా మంత్రి పదవి కోసం ఎమ్మెల్యేలు కాని వారు కూడా దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. దీంతో మొదటి జాబితాలోనే పేరున్న వారిలో ఈ కొత్త పరిణామాలు ఒకింత ఇబ్బందికి గురి చేస్తున్నాయి. చూస్తుండగానే ఏడాది కాలం కరిగి పోయింది. మంత్రి పదవిని ఆశిస్తున్న వారంతా కళ్లలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలు తీవ్రంగా ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఏడాదిగా ఇదే విషయమై ఢిల్లీ దాకా పైరవీలు చేస్తున్నారు. రోజుకొకరు తెర మీదికి వచ్చి మంత్రి పదవిని ఆశిస్తున్న నేపథ్యంలో పోటీ రోజురోజుకూ పెరుగుతున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరుగుతోంది.ఆశించడం తప్పేం కాదన్నట్లుగా ఏఐసీసీ దాకా మంత్రి పదవి కోసం ఎమ్మెల్యేలు కాని వారు కూడా దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. దీంతో మొదటి జాబితాలోనే పేరున్న వారిలో ఈ కొత్త పరిణామాలు ఒకింత ఇబ్బందికి గురి చేస్తున్నాయి. చూస్తుండగానే ఏడాది కాలం కరిగి పోయింది. ప్రభుత్వం వస్తే పదవి గ్యారంటీ అని కొందరు మొదట్నుంచి ఆశిస్తూ వస్తున్నారు. కానీ అందుకు విరుద్ధమైన పరిస్థితి ఇప్పుడు ఎదురవుతోంది. ఏకంగా దళిత సామాజిక వర్గం కోటాలో మంత్రి పదవిని ఆశిస్తున్నట్లు కొందరు చెప్పుకుంటున్నాయి. ఇలా ఎవరికి వారు మంత్రి పదవి కోసం తలబడుతుండడంతో రాజకీయం రసవత్తరం గా మారింది. 2024 సంక్రాంతి నుంచి మొదలైన ఈ



పోటీ 2025 సంక్రాంతి వస్తున్నా ముగింపు కార్డు మాత్రం పడలేదు. 2023, డిసెంబర్ 7న పది మంది మంత్రులతో కలిసి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. తదనంతరం రేపు మాపు అంటూ వాయిదాలు మినహా ఆశావహులకు భరోసా దక్కడం లేదు. ఇకపోతే మంత్రివర్గంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ఎవరికీ అమాత్యయోగం కలుగలేదు. దీంతో ఉమ్మడి జిల్లాకు పెద్ద దిక్కులేకుండా పోయింది. నలుగురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఎవరికీ మంత్రివర్గంలో స్థానం లభించలేదు. అసలు మంత్రి వర్గ విస్తరణ ఉంటుందా అనేది జవాబు లేని ప్రశ్నగా మిగిలింది. సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సుదర్శన్ రెడ్డికే మంత్రి యోగం తథ్యమన్న సంకేతాలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయి. పెద్దాయనకే అమాత్య యోగం దక్కుతుందని అంతా అనుకుంటున్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమేనంటూ సుదర్శన్ రెడ్డి కూడా అనేక సందర్భాల్లో చెప్పుకుంటున్నప్పటికీ ఎప్పుడన్నది తెలియడంలేదు. ఏ పదవీ లేకుండానే ఎమ్మెల్యేగానే కొనసాగుతుండడంతో జిల్లాకు చెందిన సీనియర్ ఎమ్మెల్యేకు సైతం మింగుడు పడటం లేదు. శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సమయంలోనే ఇదే తనకు చివరి ఎన్నికలుగా సుదర్శన్ రెడ్డి ప్రకటించుకున్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో వాస్తవానికి సుదర్శన్ రెడ్డికి ఎవ్వరూ పోటీలేరు. గెలిచిన నలుగురు ఎమ్మెల్యేల్లో సీనియారిటీ, కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఆయనకే అర్హతలు ఉన్నాయి. అయినప్పటికీ మంత్రి పదవి విషయంలో మాజీమంత్రికి అవకాశం దక్కడం లేదు. కొద్ది కాలం క్రితం వరకు మంత్రి పదవి వచ్చేస్తుందనుకుని ఆయన కొంత దూకుడు ప్రదర్శించారు. ఉమ్మడి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో సమీక్షలు, సమావేశాలు నిర్వహించి హల్‌చల్ చేశారు. తీరా మంత్రి వర్గ విస్తరణలో జాప్యంతో కినుక వహించి అంటీ ముట్టనట్లుగానే ఉంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. సుదర్శన్ రెడ్డి అనుచరవర్గం సైతం ఈ విషయంలో ఒకింత అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. నిజామాబాద్ జిల్లాలో బోధన్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందారు. వీరిలో భూపతి రెడ్డి తొలిసారి చట్ట సభకు ఎన్నికయ్యారు. గతంలో ఎమ్మెల్సీగా పని చేసిన అనుభవం ఉన్నప్పటికీ ఇప్పుడు నేరుగా శాసనసభలో అడుగు పెట్టారు. ఇక బోధన్ నుంచి సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిలో ఇద్దరు నేతలు మంత్రి పదవి కోసం విన్నపాలు చేసుకున్నట్లుగా తెలుస్తోంది. కామారెడ్డి జిల్లా నుంచి ఎల్లారెడ్డి, జుక్కల్ శాసనసభ్యులు ఇరువురు తొలిసారి అసెంబ్లీకి ఎన్నుకోబడ్డారు. పీసీసీ చీఫ్‌గా పార్టీ పదవిని దక్కించుకున్న మహేశ్‌కుమార్ గౌడ్ సైతం బీసీ కోటాలో మంత్రి పదవి అడిగినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. షబ్బీర్ అలీ సైతం తన చివరి రాజకీయ మజిలీలో మంత్రి యోగం కోసం మైనార్టీ కోటాలో పట్టుబడుతున్నాడు. మొత్తానికి ఉమ్మడి జిల్లా రాజకీయాలను ప్రభావితం చేసే మంత్రి పదవి కోసం కాంగ్రెస్‌లో భారీగా పోటీ నెలకొంది.

# 2024 డిసెంబర్ విమానయానాలకు చీకటి నెల

### - వివిధ ప్రాంతాల్లో ఏడు ఘోర ప్రమాదాలు - ఏకంగా 240 మంది దుర్మరణం

న్యూఢిల్లీ,డిసెంబర్30ఆంధ్రప్రగతి :
2024 ముగింపునకు చేరింది మరికొన్ని గంటల్లో కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు ప్రపంచం మొత్తం సిద్ధమవుతోంది. అయితే, ఏడాది చివరి నెల డిసెంబర్ విమానయాన చరిత్రలో 'చీకటి నెల'గా నిలిచింది. ఎందుకంటే డిసెంబర్ నెలలో ఏకంగా ఏడు ఘోరమైన విమాన ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. మొత్తం ఏడు ప్రధాన ఘటనల్లో ఏకంగా 240 మంది మరణించడం కలచివేస్తోంది. ఈ ఒక్క నెలలో జరిగిన విమాన ప్రమాదాలు విమానయాన భద్రతపై పలు ప్రశ్నల్ని లేవనెతుతున్నాయి. దక్షిణ కొరియాలో ఆదివారం ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. దాదాపు 179 మంది ప్రయాణికులు సజీవంగా దహనమయ్యారు. ల్యాండింగ్ అవుతున్న సమయంలో గేర్ పనిచేయకపోవడంతో విమానం వేగంగా రన్‌వేపై దూసుకువెళ్లి ఫెన్సింగ్ గోడను ఢీకొంది. వెంటనే విమానంలో మంటలు చెలరేగి అందులోని ఇద్దరు సిబ్బంది మినహా మొత్తం 179 మంది సజీవదహనం చెందారు. దక్షిణ కొరియా విమానయాన చరిత్రలోనే ఇది అత్యంత ఘోర ప్రమాదంగా భావిస్తున్నారు. డిసెంబర్ 25న అజర్‌బైజాన్ విమానం కూలిన ప్రమాదంలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. అజర్‌బైజాన్ రాజధాని బాకు నుంచి రష్యాలోని గ్రోజ్నీకి బయల్దేరిన విమానాన్ని పొగమంచు కారణంగా కజకిస్థాన్‌లోని అక్టౌ విమానాశ్రయానికి మరలించారు. విమానం దానికి దగ్గర్లో ల్యాండ్ అవుతున్నప్పుడు పక్షి ఢీకొనడంతో కుప్ప కూలి మంటలు చెలరేగాయి. ఆ సమయంలో విమానంలో 37 మంది అజర్‌బైజాన్



వాసులు, 16 మంది రష్యన్లు, ఆరుగురు కజకిస్థానీలు, ముగ్గురు కిర్గిస్థానీ పౌరులు ఉన్నారు. ఈ ఘటనలో 38 మంది దుర్మరణం పాలయ్యారు. 27 మంది గాయపడ్డారు.

**డిసెంబర్ 22న మూడు ప్రమాదాలు.. 19 మంది మృతి**

డిసెంబర్ 22న బ్రెజిల్‌లో సంభవించిన విమాన ప్రమాదంలో పది మంది ప్రాణాలు కోల్పోయారు. విదేశీ ప్రయాణికులతో వెళుతున్న ఓ బుల్లి విమానం ఆదివారం దక్షిణ బ్రెజిల్ టూరిస్ట్ సిటీ గ్రామాడోలోని దుకాణాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో విమానంలో పది మంది ఉండగా.. వారంతా ప్రాణాలు కోల్పోయారు. క్రిస్మస్ పండుగకు కొద్ది రోజుల ముందు ఈ ఘటన జరిగింది. అందరూ పండుగ కోసం ముస్తాబవుతున్న నేపథ్యంలో ఈ ఘటన జరగడం స్థానికుల్లో విషాదాన్ని నింపింది. ఇక అదే రోజుటర్కీలో కూడా ఇలాంటి ప్రమాదమే సంభవించింది. వైద్యులతో బయల్దేరిన అంబులెన్స్ హెలికాప్టర్ ఘోర ప్రమాదానికి గురైంది. రోగిని తీసుకొచ్చేందుకు టేకాఫ్ అయిన హెలికాప్టర్ హాస్పిటల్ భవనాన్ని ఢీకొట్టి, కుప్పకూలింది. అందులో ఉన్న ఇద్దరు పైలట్లు, ఒక డాక్టర్, ఒక ఆరోగ్య సంరక్షకుడు చనిపోయారు. టర్కీ ఆగ్నేయప్రాంతంలోని ముగ్లా నగరంలో డిసెంబర్ 22 ఆదివారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. డిసెంబర్ 22న పాపువా న్యూ గునియాలో నార్త్ కోస్ట్ ఏవియేషన్ నిర్వహిస్తున్న చిన్న విమానం కూలి అందులో ఉన్న 5 మంది ప్రాణాలు కోల్పోయారు.

# పంజాబ్ వ్యాప్తంగా కిసాన్ మజ్దూర్ మోర్చా సంయుక్త కిసాన్ మోర్చా బంద్

న్యూఢిల్లీ, డిసెంబర్ 30 (ఆర్ఎన్ఎ):
రైతు డిమాండ్ల పరిష్కారంలో కేంద్రం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రైతు సంఘాలు సోమవారం పంజాబ్ బంద్‌కు పిలుపునిచ్చాయి. అన్నదాతల డిమాండ్లను నెరవేర్చాలంటూ పంజాబ్ వ్యాప్తంగా కిసాన్ మజ్దూర్ మోర్చా, సంయుక్త కిసాన్ మోర్చా బంద్ చేపట్టింది. ఈ బంద్‌తో రాష్ట్రం మొత్తం స్తంభించిపోయింది. రైతులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి బంద్‌లో పాల్గొన్నారు. వాణిజ్య, వ్యాపార, విద్యా సంస్థలు మూతపడ్డాయి. రోడ్డు, రైలు మార్గాలను రైతులు దిగ్బంధించారు. అమృత్‌సర్‌లోని గోల్డెన్ గేట్, బటిండాలోని రాంపురా ఫుల్, మొహాలీలోని ఐఐఎస్ఈఆర్ చౌక్ వద్ద ఎయిర్‌పోర్ట్ రోడ్డు, కురాలి రోడ్ టోల్ ప్లాజా, లాల్రూ సమీపంలోని అంబాలా ఢిల్లీ హైవే, ఖరార్ మొరిండా హైవే సహా కీలక మార్గాలను రైతులు దిగ్బంధించారు.
పంజాబ్ అంతటా ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు మూతపడ్డాయి. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 200కిపైగా రోడ్లను రైతులు బ్లాక్ చేశారు. దీంతో రవాణా సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు రైతుల బంద్ రైళ్ల రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఢిల్లీ పంజాబ్ మధ్య




రాకపోకలు సాగించే దాదాపు 163 రైల్వే సర్వీసులకు రద్దయ్యాయి. విమానాలు, వైద్య, పెళ్లి, ఉద్యోగ ఇంటర్వ్యూ సహా అత్యవసర సేవలను బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. రైతుల బంద్ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. మొహాలి జిల్లా అంతటా దాదాపు 600 మంది పోలీసు సిబ్బంది మోహరించారు. సీనియర్ పోలీస్ అధికారులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ బంద్ కొనసాగనున్నట్లు రైతు సంఘాలు ప్రకటించాయి.

# ఏపీకి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు

### క్లీన్ ఎనర్జీ పాలసీతో ఏపీకి పలు సంస్థలు క్యూ

### ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

అమరావతి,డిసెంబర్30ఆంధ్రప్రగతి : ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీలో పలు ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబు రూపకల్పన చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఏపీకి మరో రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. పెట్టుబడులు ఏపీకి రావడం వల్ల 2,63,411 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకనున్నాయి క్లీన్ ఎనర్జీ పాలసీతో ఏపీకి పలు సంస్థలు క్యూ కడుతన్నాయి. ఎస్ఐపిఎస్ సమావేశంలో పెట్టుబడులకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచమంతా ఇప్పుడు గ్రీన్ ఎనర్జీవైపు పయనిస్తుందని తెలిపారు. ఏపీ ఆ దిశగా ఆలోచనలు చేయాల్సి ఉందన్నారు. యూనిట్ విద్యుత్ ధర రూ. 5.18 నుంచి రూ. 4.80కు తగ్గించడం లక్ష్యమని చెప్పారు. యూనిట్ విద్యుత్ ధర తగ్గించేందుకు వినూత్న యోచనలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే ఐదేళ్లలో విద్యుత్ రంగంలో వినూత్న మార్పు చూస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో ప్రజాభిప్రాయానికి తగ్గట్టే పాలన ఉంటుందని తెలిపారు. అధికారులు తమ పనితీరుతో ప్రజలను మెప్పించాలని సీఎం



చంద్రబాబు సూచించారు. దీంతో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు దేశ, విదేశీ కంపెనీలు సైతం క్యూ కట్టాయి. అందులోభాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి లూలు సంస్థ వెళ్లి పోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం తెలిపింది. ఇవేగాకుండా టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తన సంస్థలను ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. అయితే వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి వచ్చింది లేదు. అలాగే లూలూ సంస్థ కూడా ఏపీ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో.. ఉపాధి కోసం యువత దేశంలోని వివిధ రాష్ట్రాలకు తరలి వెళ్లారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు గ్రహించారు. అందుకే.. ఈ ఏడాది మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలు ఏర్పాటుకు దేశవిదేశీ సంస్థలు క్యూ కడుతున్నాయి.

# లైంగిక దాడి ఘటన నేపథ్యంలో గవర్నర్‌ను కలిసిన నటుడు విజయ్



చెన్నై, : అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి ఘటన తమిళనాడులో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. వివిధ పార్టీలు, సంఘాలు అన్నా యూనివర్సిటీ ముందు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఘటనకు వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ తమిళగ వెట్రి కజగమ్ పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిని కలిశారు. రాష్ట్రంలోని పరిస్థితుల నేపథ్యంలో లైంగిక దాడి ఘటనపై మాట్లాడేందుకే విజయ్ గవర్నర్‌ను కలిసినట్లు తెలుస్తోంది. అయితే నటుడు విజయ్ ఈ లైంగిక దాడి ఘటనపై ఇప్పటికే స్పందించారు. అన్నా యూనివర్సిటీ ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, చాలా బాధించిందని నటుడు విజయ్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారని, నిందితుడిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాను ప్రభుత్వాన్ని కోరానని, ఈ ఘటనలో ఇంకా ఎవరి హస్తమున్నా తగిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశానని ఆయన తన పోస్టులో తెలిపారు.

# పాదాలు తాకితే పనులు జరగవు

### వినూత్న బోర్డు పెట్టిన కేంద్ర మంత్రి




న్యూఢిల్లీ, : ప్రజలకు కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ కీలక విజ్ఞప్తి చేశారు. పాదాలను తాకడంపై నిషేధం ఉందని.. అలా చేసిన వారికి పనులు అప్పగించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు మధ్యప్రదేశ్‌లోని తికమ్‌గఢ్ లోగల తన కార్యాలయం వద్ద వినూత్న బోర్డు ఏర్పాటు చేశారు. 'పాదాలను తాకడంపై నిషేధం ఉంది. అలా చేసిన వారికి ఎటువంటి పనులూ అప్పగించేది లేదు' అంటూ పోస్టర్‌ను ఏర్పాటు చేశారు. ఇది చూసిన స్థానిక ప్రజలు, రాజకీయ నేతలు షాక్ అవుతున్నారు. కార్యాలయం వద్దకు వచ్చిన వారంతా ఈ బోర్డును ఆసక్తిగా తిలకిస్తున్నారు. కేంద్ర మంత్రి చేసిన ఈ పనిని ప్రశంసిస్తున్నారు. కాగా, వీరేంద్ర కుమార్‌కు స్థానికంగా ఓటమి ఎరుగని నాయకుడిగా పేరుంది. ఆయన 1996లో తొలిసారి సాగర్ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. ఇక తికమ్‌గఢ్ రిజర్వ్‌డ్ లోక్‌సభ స్థానం నుంచి 2009లో పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత 2014, 2019లో ఆ స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఇప్పుడు 2024లోనూ అదే విజయ పరంపర కొనసాగించారు. ప్రస్తుతం ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్‌లో మంత్రిగా పనిచేస్తున్నారు.

# ఖగోళ పరిశోధనల్లో భారత్ అద్భుత విజయాలు

### 'స్పాడెక్స్'ను ప్రయోగించనున్న భారత్



న్యూఢిల్లీ, : ఖగోళ పరిశోధనల్లో అద్భుత విజయాలతో సత్తా చాటుతున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమైంది. ఎంతో కాలం నుంచి ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'స్పాడెక్స్' ప్రయోగాన్ని చేపట్టనున్నది. సోమవారం రాత్రి శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్ఎల్‌వీ సీ-60 రాకెట్ రెండు ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళ్లనుంది. అయితే స్పాడెక్స్ ప్రయోగ సమయంలో స్వల్ప మార్పులు చేశారు ఇస్రో శాస్త్రవేత్తలు. ముందుగా రాత్రి 9:58 గంటలకు పీఎస్ఎల్‌వీ (పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్) సీ-60 రాకెట్ ద్వారా ఎస్‌డీఎక్స్-01 (ఛేజర్), ఎస్‌డీఎక్స్-02 (టార్గెట్) ఉపగ్రహాలను నింగిలోకి పంపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అనూహ్యంగా ఈ సమయంలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. 9:58కి బదులుగా 10:15కు ఈ ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఈ రాకెట్ ద్వారా 400 కిలోల బరువుతో రూపొందించిన స్పాడెక్స్ అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన జంట ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టబోతున్నది. భవిష్యత్తులో భారత్ చేపట్టే ఉపగ్రహ ప్రయోగాలు, చంద్రునిపై జరిపే పరిశోధనలతోపాటు రోదసిలో భారత అంతరిక్ష కేంద్రం అభివృద్ధికి ఎంతో కీలకమైన ఈ ప్రయోగం ఖగోళ పరిశోధనల్లో ఇస్రో సాధించిన గణనీయ పురోగతికి సూచికగా నిలువనున్నది. విజయంతో 2024 సంవత్సరానికి వీడ్కోలు పలకాలని భావిస్తున్న ఇస్రో ఈ చారిత్రక ఘట్టాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది. మరోవైపు ఈ నెల 5న ఇస్రో విజయవంతంగా ప్రోబా-3 మిషన్‌ని విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ విజయవంతమైన ప్రయోగం తర్వాత ఈ ఏడాది ఇస్రో చేపట్టబోయే చివరి ప్రయోగం ఇదే.



# వైవిధ్యభరితమైన పాత్రలో వస్తున్న అనుష్క 'ఘాటీ'

కెరీర్ బిగినింగ్‌లో గ్లామర్ పాత్రల్లో ఓ వెలుగు వెలిగింది అనుష్క. అయితే.. 'అరుంధతి' తర్వాత ఆమె నుంచి రెగ్యులర్ గ్లామర్ పాత్రలు కాకుండా, అభినయానికి ఆస్కారమున్న పాత్రల్నే ఆడియన్స్ ఆశించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆమె చేసిన వేదం, బాహుబలి ఫ్రాంచైజీ, రుద్రమదేవి, సైజ్ జీరో, భాగమతి, నిశ్శబ్దం, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాలు ఆమెను నటిగా గౌరవప్రదమైన స్థానంలో కూర్చోబెట్టాయి. ఆ వరుసలో ఆమె చేస్తున్న మరో వైవిధ్యమైన సినిమానే 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఉత్తరాంధ్ర గంజాయి తోటల నేపథ్యంలో సాగే విభిన్న కథాచిత్రమని తెలుస్తున్నది. ఇందులో అనుష్క పాత్ర ఊహలకు అతీతంగా ఉంటుందని సమాచారం. ఇటీవల విడుదలైన టీజర్‌లో.. అనుష్క బస్‌లో ఓ వ్యక్తిని మర్డర్ చేసే సన్నివేశం సినిమాపై అంచనాలు పెంచేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయింది. ట్కక్లైమాక్స్ షూట్ మాత్రమే మిగిలివుంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా నడుస్తున్నది. జనవరి చివరివారం నుంచి ట్కక్లైమాక్స్ షూట్ ఉంటుందని తెలుస్తున్నది. ఏప్రిల్ 18న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సాయిమాధవ్ బుర్రా ఈ సినిమాకు సంభాషణలు అందిస్తున్న విషయం తెలిసిందే.

# పవన్ కళ్యాణ్‌ను కలిసిన దిల్‌రాజ్

## గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్‌కు పవన్‌కు ఆహ్వానం



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకం కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ శంకర్ దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. ప్రీ రిలీజ్ వేడుకను ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించబోతున్న విషయం తెలిసిందే. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను టీం ఇన్‌వైట్ చేయనున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే ఇదే విషయంపై నిర్మాత దిల్ రాజు నేడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో మంగళగిరి జనసేన కార్యాలయంలో భేటీ అయ్యాడు. దిల్ రాజు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చీఫ్ గెస్ట్‌గా పవన్ రావాలని దిల్ రాజు కోరడంతో జనసేనాని ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకను జనవరి 04న రాజమండ్రిలో నిర్వహించబోతున్నట్లు సమాచారం.

# తండ్రి వర్ధంతికి చిరంజీవి నివాళి



టాలీవుడ్ సీనియర్ నటుడు చిరంజీవి తండ్రి వెంకట్రావు వర్ధంతి. ఈ సందర్భంగా మెగాస్టార్ తన ఇంట్లో తండ్రికి నివాళి అర్పించారు. ఆయన పేరిట ప్రత్యేకంగా పూజలు చేయించారు. తన తల్లి అంజనా దేవి, భార్య సురేఖ, సోదరుడు నాగేంద్రబాబు దంపతులతో కలిసి చిరు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం తాలూకు ఫొటోలు, వీడియోను ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. "జన్మనిచ్చిన ఆ మహనీయుడ్ని ఆయన స్వర్గస్తులైన ఈ రోజున స్మరించుకుంటూ..." అంటూ చిరు ట్వీట్ చేశారు. అదే సమయంలో తన మామ అల్లు రామలింగయ్యకు కూడా చిరంజీవి నివాళులు అర్పించారు. ఇక చిరంజీవి సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆయన 'బింబిసారా' ఫేం వశిష్ఠ దర్శకత్వంలో 'విశ్వంభర' మూవీ చేస్తున్నారు. ఆ తర్వాత మరో యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలాతో సినిమా చేయనున్నారు. ఇటీవలే అధికారికంగా ఈ ప్రాజెక్టుపై ప్రకటన కూడా వచ్చింది. నేచురల్ స్టార్ నాని ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇలా యువ హీరోలకు పోటీగా చిరంజీవి వరుసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నారు.




# సంక్రాంతికి వస్తున్నాం.. ఊరమాస్ పొంగల్ సాంగ్

సంక్రాంతికి ఈసారి టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలవబోతున్న సినిమాలలో వెంకీ సినిమా ఒకటి. ఫ్యామిలీ ఆడియెన్స్ లో వెంకీకి ఎలాంటి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక విక్టరీ వెంకటేశ్, ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రలలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న "సంక్రాంతికి వస్తున్నాం" సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే.

ఇక ఈ చిత్రాన్ని 2025 జనవరి 14న సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రయూనిట్ సన్నాహాలు చేస్తోంది. "ఎఫ్2", "ఎఫ్3" లాంటి హిట్ చిత్రాల తర్వాత వెంకటేశ్ - అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్‌ని అందించబోతుందని చిత్రబృందం ఆశాభావంతో ఉంది. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ ప్రారంభమైనప్పటి నుంచే ప్రేక్షకుల్లో భారీ ఉత్సాహాన్ని రేకెత్తించాయి. ప్రత్యేకంగా విడుదల చేసిన "గోదారి గట్టు" పాట యూట్యూబ్‌లో 50 మిలియన్ వ్యూస్‌ను దాటడంతో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. సీనియర్ హీరోల కేటగిరీలో ఇలాంటి రికార్డును సాధించిన పాటగా "గోదారి గట్టు" నిలిచింది. అలాగే మీను సాంగ్ కూడా బాగా వైరల్ అయ్యింది.ఈ సినిమాకు భీమ్స్ అదిరిపోయే ట్యూన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా మరో ఊరమాస్ సాంగ్ ను విడుదల చేశారు. బ్లాక్ బాస్టర్ పొంగల్ అంటూ సెలబ్రేషన్స్ లో వచ్చే ఈ పాటను హీరో వెంకటేష్ పాడడం విశేషం. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో సునామీలా వచ్చే బీట్స్‌తో పాటను ఒక పండుగలా మార్చేశారు. వెంకటేశ్ తనదైన శైలిలో పాటను పాడడమే కాకుండా, తన నృత్యంతో నూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

ఈ పాటలో ఆయన ఎనర్జీ ప్రేక్షకులను థియేటర్లలో సందడిగా ఉంచనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. పాటలో "సరస్వతిపుత్ర" రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం సింప్లిసిటీతో, వినసొంపుగా ఉంటుంది. ఇప్పటికే విడుదలైన "మీను" పాటతో పాటు తాజా "బ్లాక్‌బస్టర్ సంక్రాంతి పాట" సంక్రాంతి ఉత్సవాలకు మరింత వైబ్ తీసుకు వచ్చాయి.

ఈ పాటలు ప్రేక్షకుల అభిరుచిని దృష్టిలో పెట్టుకుని రూపొందించబడటంతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. థియేటర్లలో ఈ పాటలు పెద్ద పండుగలా ప్రేక్షకులను ఊపేయబోతున్నాయి. దిల్ రాజు ఈ చిత్రానికి ప్రత్యేకంగా భారీ బడ్జెట్ కేటాయించి రూపొందిస్తున్నారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ సినిమా దిల్ రాజు కెరీర్‌లో మరో ముఖ్యమైన సినిమా అవుతుందని భావిస్తున్నారు. ప్రొడ్యూసర్ శిరీష్ మాట్లాడుతూ, "సంక్రాంతికి మా సినిమాతో ప్రేక్షకులకు సరదా, కుటుంబ అనుబంధాలను అందించబోతున్నాం" అన్నారు.సంక్రాంతి బరిలో ఇతర సినిమాలతో పోటీపడుతున్న "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా దానికి తగ్గట్టుగా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించేలా తెరకెక్కుతోంది. వెంకటేశ్ ఎనర్జీ, భీమ్స్ సంగీతం, అనిల్ రావిపూడి దర్శకత్వం కలిసి సంక్రాంతి బరిలో ఈ సినిమాను ముందుండేలా చేస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ సంక్రాంతికి ఈ సినిమా థియేటర్లలో సందడి పండగను తీసుకురానుందనడంలో ఎటువంటి సందేహం లేదు.



# సలార్‌లో మిస్ అయినా రాజాసాబ్‌లో నిలిచింది

తమిళ్‌లో స్టార్ హీరోలకు, సూపర్ స్టార్ హీరోలకు జోడీగా నటించడం ద్వారా టాప్ స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ మాళవిక మోహనన్. ఈ అమ్మడు చాలా ఏళ్లుగా తెలుగు సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టడం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తుంది. తెలుగు లో ఈ అమ్మడు ఒక్క సినిమా చేయకున్నా మంచి గుర్తింపును దక్కించుకుంది. డబ్బింగ్ సినిమాలతో దక్కిన గుర్తింపుతో టాలీవుడ్‌లో మంచి ఎంట్రీకి ఈ అమ్మడు ప్రయత్నాలు చేసింది. సలార్ సినిమాతోనే తెలుగు ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ అమ్మడు కొన్ని కారణాల వల్ల తప్పింది. కానీ అదృష్టం కొద్ది రాజాసాబ్ సినిమాతో ప్రభాస్‌తో కలిసి టాలీవుడ్‌లో అడుగు పెట్టబోతున్నందుకు చాలా సంతోషంగా ఉంది అంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ మాట్లాడుతూ... నాకు బాహుబలి 1 మరియు బాహుబలి 2 సినిమాలు అంటే చాలా ఇష్టం. అప్పటి నుంచి ప్రభాస్ గారితో వర్క్ చేయాలని కోరుకున్నాను. ఆయన అంటే అమితమైన అభిమానం నాకు ఉంది. అందుకే ఆయనతో వర్క్ చేయడం కోసం ఎదురు చూశాను. అనుకోని అవకాశం అన్నట్లుగా ఒకసారి ప్రశాంత్ నీల్ సర్ సలార్ సినిమాలో నటించాలి అంటూ అడిగారు. తాను సైతం సినిమా కోసం రెడీ అన్నట్లుగా ఎదురు చూశాను, కానీ కొన్ని కారణాల వల్ల సినిమాను చేయలేక పోయాను. కానీ కొన్నాళ్ల తర్వాత మారుతి సర్ కాల్ చేసి రాజాసాబ్ సినిమాలో ఛాన్స్ ఇచ్చారు.ప్రభాస్ సర్‌తో నటించాలి అనే కోరిక రాజాసాబ్ తో తీరింది. ఆ సినిమాలో తన పాత్ర గురించి ఇప్పుడు చెప్పలేను. కానీ సినిమా చాలా బాగుంటుంది అని హామీ ఇచ్చింది. షూటింగ్ దాదాపుగా పూర్తి అయ్యింది అని, తన పోర్షన్ షూటింగ్ సైతం పూర్తి అయ్యిందని చెప్పుకొచ్చింది. త్వరలోనే సినిమా నుంచి మారుతి గారు అప్‌డేట్ ఇస్తారని ఆమె హామీ ఇచ్చారు. ప్రభాస్ కెరీర్‌లో ఇదో స్పెషల్ మూవీగా ఉంటుంది అంటూ యూనిట్ సభ్యులు పదే పదే చెబుతున్నారు. కనుక ఈ సినిమా కచ్చితంగా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అంటూ ఫ్యాన్స్‌తో పాటు ప్రతి ఒక్కరూ చాలా నమ్మకంగా చెబుతున్నారు. రాజాసాబ్ సినిమాలో ప్రభాస్‌తో పాటు సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇక హీరోయిన్‌గా మాళవిక మోహనన్‌తో పాటు నిధి అగర్వాల్ రిద్ధి లు నటిస్తున్నారు. తమన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు. సలార్, కల్కి 2898 ఏడీ వంటి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాల తర్వాత ప్రభాస్ నుంచి రాబోతున్న సినిమా ఇదే కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. 2025లోనే రాజాసాబ్ తో పాటు హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఫౌజీ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

# నెంబర్‌వన్ స్థానంలో నిలిచిన కల్కి 2898 ఏడీ చిత్రం

ప్రముఖ ఎంటర్‌టైన్మెంట్ పోర్టల్ ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ప్రతి సంవత్సరం దేశంలోని సినిమాల క్రేజ్ గురించి సర్వే నిర్వహించి.. మోస్ట్ పాపులర్ విభాగంలో టాప్ పొజిషన్‌లో ఉన్న సినిమాల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఏడాది మోస్ట్ పాపులర్‌గా నిలిచిన సినిమాల జాబితాను ఐఎండీబీ విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ చిత్రం అగ్ర స్థానంలో ఉండగా.. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న 'స్త్రీ 2' రెండో స్థానంలో నిలిచింది. ఇక టాప్ టెన్‌లో ఉన్న సినిమాలు ఒకసారి చూసుకుంటే.! ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 ఏడీ. ది గ్రేట్ లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, హీరోయిన్ దీపిక పదుకొనే వంటి గొప్ప యాక్టర్స్ నటించిన ఈ చిత్రం జూన్ 27 న ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకొవడమే కాకుండా.. రూ.1300 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో టాప్ పోజిషన్‌లో నిలిచింది.

